# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

---

Fourth day of the fifth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 9th August 1975

The House met at Ten A. M of the Clock

(Mr Speaker, Sri R. Dasaratharama Reddy in the Chair)

## CONDOLENCE MOTION

re. Demise of Sri B. Mallikarjuna Rao, Member of the A.P Legislative Assembly.

The Chief Minister (Sri J. Vengal Rao) —Sir, I beg to move:

"This House places on record its deep sense of sorrow at the demise of Sri B Mallikarjuna Rao, a member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family

Mr. Speaker :—Motion moved.

శ్రీ జె వెంగళరావు:— అధ్యక్షా, శ్రీ బతుల మల్లిఖార్జునరావు గారు రాజమండ్రి శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడిన వారు అక్కడ అనేక సంస్థలతో సంబంధం ఉండి, సాంఘిక కార్యక్రమాలతో సంబంధం ఉండి ఎక్కువగా రాజమండ్రి పట్టణానికి సేవ చేసిన స్నేహితులు తమకు తెలుసు. చాల మంచి హృదయం కలిగిన వారు. ఆయన పని ఏదో ఆయన చేసుకొని ఎవరితో ఏ రకమైన ఘర్షణ లేకుండా కాలం గడిపిన స్నేహితులు. వారు ఈ శాసనసభలో సభ్యులుగా గత శాసనసభ ఎన్నికలలో ఎన్నుకోబడి రాజమండ్రి నియోజకవర్గం నుంచి ప్రజాదరణ పొందిన గౌరవసభ్యులు. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో చాల నష్టపడ్డ వారు. దానివల్ల ఎన్నో నష్టాలకు గురి అయిన స్నేహితులు. అయినప్పటికి ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి భరించి వారు ప్రజా సేవ చేస్తూ అక్కడి ప్రజల మన్ననలు పొందిన వారు అకస్మాత్తుగా గత నెల 30వ తేది అకాల మరణం చెందడం మన అందరికీ

విచారకరమైన విషయం వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి మన సానుభూతి అందచేస్తూ ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ వంక సత్యనారాయణ (పెనుకొండ):— అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మల్లికార్జునరావు గారు రాజమండ్రి వాస్తవ్యులు బ్యాక్‌వర్డుక్లాస్ కమ్యూనిటి నుంచి ఆయన ఎలక్టు అయినారు ఆయన ఆ పట్టణ పురోభివృద్ధికి గాని వెనకబడిన తరగతుల గురించి గాని మునిసిపాలిటిలో కృషి చేశారు. చాల కాలంగా కార్మికోద్యమంలో కూడ నిమగ్నమై ప్రజాసేవ చేశారు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు సమైక్యతకోసం గట్టిగా నిలబడిన కాంగ్రెస్ వాదులలో ఒకరు. ఆయనకు ఉన్న యావదాస్తి మీద దాడి చేసి అదంతా రాజమండ్రిలో తగల బెట్టడం జరిగింది అయినప్పటికి ఆయన చలించలేదు చలించకుండా సమైక్యతకు పాటుబడ్డారు వారు యిక్కడ అసెంబ్లీలో మాట్లాడినప్పుడు ప్రధానంగా వీవర్స్ కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం చేయవలసిన కర్తవ్యాల గురించి, యితర పీడిత వర్గాల సమస్యలమీద విపుల్షగా మాట్లాడడమే కాకుండా అక్కడ కార్యక్రమాలలో కూడ నిత్యం కలిసి వస్తూ ఆ పట్టణంలో ఉన్నటువంటి పేదవర్గాల యొక్క సమస్యలు తీర్చడం కోసం అనేక ఉద్యమాలలో పాల్గొంటూ వచ్చిన వ్యక్తి. ఆయన మరణం ఆపట్టణానికే గాక మన రాష్ట్రి పేదవర్గాల వారికి కూడ నష్టం. ఆయన మా పార్టీ మీద గెలవడం జరిగింది. అయినప్పటికి ఎటువంటి కక్ష లేకుండా ప్రజా సమస్యలతో సన్నిహితం కలిగి తమ నిత్య జీవితంలో ప్రవర్తిస్తూ వచ్చారు వారి మరణానికి వారి కుటుంబం శోకసముద్రంలో యున్నది. వారి కుటుంబ సభ్యులకు మా పార్టీ తరపున, నా తరపున హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తూ శెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి (గూడూరు):— అధ్యక్షా, శ్రీ బత్తుల మల్లి కార్జునరావుగారు దాదాపు కొన్ని నెలల పాటు అస్వస్థులుగా యిటీవల బాగు అయి యిక్కడకు రావడం జరిగింది. ఇంక ప్రాణభయం ఏమి ఉండదు అని అనుకోవడం జరిగింది అయన అకస్మాత్తుగా మరణించడం జరిగింది నెమ్మదికి నిదానానికి అయన నిర్వచనం అని చెప్పాలి. ఎవరితో విరోధం పెట్టుకోకుండా మంచిగా ఉన్న వ్యక్తి రాజకీయ చైతన్యం కలిగిన రాజమండ్రి పట్టణంలో ప్రజలతో సన్నిహిత్వం కలిగిన వ్యక్తిగా ఉండబట్టి వారు గెలవడం జరిగింది మంచి వ్యక్తి ప్రజా సేవకుడిని కోల్పోయినందుకు మనమందరము విచారిస్తున్నాము వారి మరణానికి ఎస్. డి.ఎస్ తరఫున నాతరపున సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి అందజేస్తున్నాను.

శ్రీ కె రంగదాస్ (కొల్లాపూర్) — అధ్యక్షా, తోటి సభ్యులు శ్రీ బత్తుల మల్లికార్జునరావుగారు అకాల మరణానికి గురి అయినందుకు వారి ఆత్మకు శాంతి కలగా లని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా పక్షాన, మా పార్టీ పక్షాన సానుభూతి తెలియజేస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri A Sreeramulu (Eluru).— Mr Speaker, Sir, it has been our misfortune that whenever we were made to assemble here to ratify the Constitution Amendment Bill, a Condolence Motion was being moved and the ratification preceded by an obituary reference Any way, that is our misfortune.

While fully associating with the sentiments expressed by the Chief Minister and others, I am supporting this Resolution On my and on behalf of my group, I convey our sincere condolences to the bereaved family.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) .— అధ్యక్షా, శ్రీ బత్తుల మల్లికార్జున రావుగారు మరణించడం చాలా విచారకరమైన సంగతి. మనతో పాటు ఈ హౌస్‌లో ఉండేవారు. ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన తీర్మానమును నా పార్టీనుంచి బల పరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ హౌస్‌ను అరగంట అడ్జర్న్ చేయవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం). — అధ్యక్షా, కీ శే. మల్లికార్జున రావుగారు మా తూర్పు గోదావరి జిల్లాకు చెందినవారు. అక్కడ ప్రజలంతా ఆయనను చంటి అని పిలుస్తూ ఉండేవారు. నిజమైన స్వచ్ఛందమైన ప్రజాసేవకులు, పేపర్ మిల్‌లో వర్కర్‌గా పనిచేసిన వ్యక్తి. స్వయం కృషి వల్ల సమాజంలో ఉన్నత పదవికి ఎన్నుకోబడిన వారు అంటే ఆ వ్యక్తిలో ఉన్న ఘనత తెలియజేస్తున్నది. రాజమండ్రి టౌన్ రిప్రజంట్ చేస్తున్నారు. ఎప్పుడూ పట్టణ ప్రజలకు సేవచేయాలని వారికి తెలియకపోయినా, తోటి సభ్యులను కనుక్కొని రిప్రజంటేషన్ చేస్తూ ప్రజా సేవ ధ్యేయంగా పెట్టుకొన్న వ్యక్తి రాజమండ్రిలో దేవీ చౌక్ అనే ప్రాంతంలో మంచి మంచి సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక్కొక్క ఆర్టిస్టుని పెద్దవారిని ఆహ్వానించి సన్మానించి సాంస్కృతికంగా సేవచేసిన వ్యక్తి ముఖ్యంగా వీవర్స్ కమ్యూనిటీ నుంచివచ్చినవ్యక్తి అటువంటి వ్యక్తి మన మధ్య లేకుండా పోవడం మనందరికి విచారకరమే కాకుండా ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో వెనుకబడిన వారికి తీవ్ర నష్టం అని చెపుతూ, వారి ఆత్మకు శాశ్వత శాంతి కలుగజేయాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈశ్వరీబాయిగారు కరెక్టు సజెషన్ చేశారు. Let us have the precedent This august House has got the precedent.

Mr. Speaker:— No suggession is necessary. That is all I say.

శ్రీ కూడిపూడి ప్రభాకరరావు — లాస్టు సెషన్ అవుతున్నప్పుడు పోయారు. ఆ రోజు ఆఖరు రోజు అవడం వల్ల ఆ రోజు యివ్వలేదు. ఈ రోజు అయినా వారి గౌరవార్థం యిస్తే బాగా ఉంటుంది.

శ్రీ బత్తిన సుబ్బారావు (సహకార శాఖ మంత్రి):— అధ్యక్షా, శ్రీ మల్లికార్జున 10-10 a. m.
రావుగారి మరణం ఒక్క రాజమండ్రికేగాక, తూర్పు గోదావరి జిల్లాకే పెద్ద లోటు, ఆయన ఎం. ఎల్. ఏగా. మున్సిపల్ కౌన్సిలర్‌గా చాలా ప్రజాసేవ చేసిన వ్యక్తి.

అయన చాలా నిస్వార్థపరుడు సెల్ఫ్‌లెస్ వర్కర్ ఆయన కాంగ్రెసు కార్యకర్తగానే గాకుండా, మన ప్రభాకరరావుగారు చెప్పినట్లు, కల్చరల్ యాక్టివిటీస్‌లో చాలా ఎక్కువగా పార్టిసిపేట్ చేసే వ్యక్తి. అంతే గాకుండా, దైవ కార్యాలకు ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి ప్రతి సంవత్సరం అక్కడ దేవీచౌక్‌లో ఎన్నో దైవ కార్యాలు చేసేవారు. ఆయన రాజమండ్రి శాసన సభ్యుడిగా ఎన్నికయిన లగాయతు చాలా సిన్సియర్‌గా, ఆనెస్టుగా ప్రజాసేవ చేశారు ఆయన మరణం ముఖ్యంగా రాజమండ్రి టౌన్‌కు, ఆ ప్రాంతానికి తీరనిలోటు అని నేను భావిస్తున్నాను. అందువలన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును పూర్తిగా నేను బలపరుస్తూ, వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని దేవుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణ మూర్తి (పిఠాపురం):—అధ్యక్షా, ఆయన రాజమండ్రి వాస్తవ్యుడు అయినప్పటికి, మాకు కాంగ్రెసులో ఒక సభ్యుడిగా చాలా సన్నిహితమైన స్నేహితుడిగా వుండేవారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, పార్టిలో నీతి నియమపరుడు, న్యాయ్యంఅవునా, కాదా? యీ కార్యక్రమం చేయవచ్చునా, లేదా? అనేది ఆలోచించి, తమ మనసు చెప్పిన ప్రకారం చేసేవారు. అంతేగాని, ఎవరు చెప్పినా ఫాలో అయ్యేవారు కాదు. పేదవారికి ఆయన ఎం. ఎల్ ఏగా వుండి, పేదవారి యందు దయ భక్తి విశ్వాసం, ఎంతో సాన్నిహిత్యం గలిగి సేవ చేసినారు వారిలో ఆయనకు మంచి పేరు ప్రతిష్ఠలు వున్నవి. కాని, రాను రాను యీ ఉద్యమంలో కొంచెం ఇబ్బందికి గురై, అనారోగ్య కారణంగా ఆయన పోయారు. అలాంటి మంచి కాంగ్రెసు కార్యకర్తను పోగొట్టుకున్నందుకు విచారిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ ఆయనకు తిరిగి జన్మ అంటూవుంటే మళ్ళీ ఆయన కాంగ్రెసులోనే పుట్టి, కాంగ్రెసుకు గౌరవప్రతిష్ఠలు చేకూర్చేవిధంగా చేయమని భగవంతుని కోరుతూ, యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. తులసిదాస్ (సోంపేట) :—అధ్యక్షా, మల్లిఖార్జునరావుగారి మరణం చాలా తీవ్ర సంతాపానికి గురి చేసినది. ఆయన చాలా శాంత స్వభావంగలవాడు. చాలా నమ్మకమైన స్నేహితుడు. ముఖ్యంగా, ఆయనతో నాకు ఎక్కువ పరిచయం' జై ఆంధ్ర' ఆందోళన సందర్భంగా ఏర్పడింది. ఆ ఆందోళన సందర్భంగా ఆయన అనేక నష్టాలకు గురియైనప్పటికి, ఎంతో ఓర్పుతో, సహనంతో కాంగ్రెసు నమ్మిన-ముఖ్యంగా ఇందిరాగాంధీగారి ఉద్దేశానుసారం-ఇంటిగ్రేషన్-ఐక్యత కొరకు ఆయన చాలా కృషి చేశాడు ఆయన కొంతకాలంగా అస్వస్థతగా వుంటూ హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఉస్మానియాలో కూడా చికిత్స పొందారు. ఆయన చక్కని లెజిస్లేటర్‌గా, యీ శాసనసభకు వన్నె తెచ్చే విధంగా ఆయన ప్రవర్తించారు. ఆయన మరణం మనకు తీవ్ర సంతాపం కలగజేస్తున్నది. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక అని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ యం. ఆర్ డీన్ (విశాఖ పట్టణం-1) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాపతీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఆంధ్ర యాజిటేషన్ రోజుల్లో మల్లిఖార్జునరావుగారు, నేను ఒకేదగ్గర వుండేవారము. ఉస్మానియా హాస్పిటల్

లో అప్పుడప్పుడూ ఆరోగ్యం గురించి కనుక్కునేవాడిని, కాని, వారు ఆరోగ్యంకంటే యాజిటేషన్‌కే ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చేవారు అయిపోయిందా శాంతి ఎప్పుడు ఏర్పడుతుంది? అని అడిగేవారు. ఆ రోజుల్లో వారి ఇల్లుకూడా కాలిపోయింది రెండు రోజులు తర్వాత హాస్పిటల్ కూడా కాలిపోయింది. అప్పుడు మీకూ నాకు ఒకేరకంగా, ఒకచోట నష్టం కలిగింది అనుకునేవారం తరువాత. శాంతి ఏర్పడిన తరువాత, అప్పుడప్పుడూ యీ కాలిపోయినదానికి ఏమైనా కాంపెన్‌సేషన్ యిస్తారా? అని అడిగేవారు, సరే, ఒకరికి సింహాసనం మరొకరికి మరొకటి దొరకవచ్చు, దానిని గురించి ఆలోచించ కూడదు అనుకునేవారం. వారు శాంతమూర్తి, త్యాగమూర్తి వారి అకాల మరణం వలన రాజమండ్రి పౌరులకు చాలా తీరని లోటు ఏర్పడినదని అనుకుంటున్నాను. వారి కుటుంబానికి నా తరఫు సానుభూతిని పంపించవలసినదిగా కోరుతున్నాను.

Mr Speaker ,—I fully aassociate myself with the sentiments experessed by the Leader of the House and the,Hon'ble members As has been stated by several speakers, he has taken an active interest for the upliftment of the poor and he has been working hard both inside the House and outside in achieving his object Certainly the state and particularly the City of Rajahmundry has lost the person who has been doing this valuable work Now as a mark of respect, for the departed soul, I request th Hon members to stand and maintain silence for a period of two minutes

Mr Speaker .—The question is

" This House places on record its deep sense of sorrow at the demise of Sri B Mallikarjuna Rao, a member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted nemcon. all members standing in silence for two minutes.

Mr. Speaker :—Now the House stands adjourned to meet again at 10-45 a m to-day, the 9th August, 1975.

(The House then adjourned ) 10-17 a. m.

(The House reassembled at 10-45 A M. with the Hon'ble Speaker in the Chair)

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE IN PURSUANCE OF RULE 359

1. The Constitution (Fortieth Amendment) Bill, 1975, as introduced in Lokh Sabha.
2. The Constitution (Fortieth Amendment) Bill, 1975, as passed by the Parliament.

Secretary, Legislature —Sir, I beg to lay under Rule 359 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, a copy of letter No Rs 1/45/75-B dated the 8th August, 1975 from the Secretary-General, Rajya Sabha together with a copy in each of the following —

1 The Constitution (Fortieth Amendment) Bill, 1975 as introduced in Lokh Sabha

2 The Constitution (Fortieth Amendment) Bill, 1975 as passed by the Houses of Parliament.

Mr. Speaker .— Papers laid

## GOVERNMENT RESOLUTION

re Ratification of the Amendment to the Constitution of India as proposed by the Constitution (Fortieth Amendment) Bill, 1975

Sri J. Vengala Rao :— Sir, I beg to move·

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of Article 368 thereof, proposed to be made by the Constitution (Fortieth Amendment) Bill, 1975, as passed by the two Houses of Parliament, and the short title of which has been changed into "The Constitution (Thirty-ninth Amendment) Act, 1975."

Mr. Speaker:— Resolution moved.

శ్రీమతి జె ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణ ఎందుకు చేయవలసి వచ్చిందో ఏమిటో మాకు తెలియడానికి ముఖ్యమంత్రిగారు వివరిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :—చదువు రానివారికి చెప్పగలుగుతాను కానీ చదువు కున్నవారికి నేనేమి చెప్పగలను ? నిజంగా నిద్రపోయేవారిని లేపవచ్చు కానీ నిద్ర నటించేవారిని లేపడం కష్టం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—చదువుకున వారమైనా—యీ ఎమెండుమెంటు విషయంలో ముఖ్యమంత్రిగారు వివరించి చెబితే బాగుంటుంది

శ్రీ కె రంగదాసు :—అధ్యక్షా, ఈనాడు పెకండు సాటర్‌డే అని తమకు తెలుసు. పార్లమెంటులో — రాజ్యసభలో యీ సవరణను నిన్ననే తీర్మానం చేసినట్లున్నది. మీరు యీ సమావేశాన్ని నాలుగైదు రోజుల క్రిందటనే సమన్ చేశారు, అందులో ఫలాన దానికి అని లేదు. తీరా చూస్తే యీ సవరణ కోసమని

తెలిసింది. ఈనాడు రెండవ శనివారం, రేపు ఆదివారం, రెండూ ప్రభుత్వ సెలవు దినాలే. సెలవు రోజున సమావేశం ప్రారంభించే సాంప్రదాయం ఇదివరకు లేదు. వర్కింగు దేనే సమావేశం ప్రారంభించుకొని, ఒకవేళ బిజినెస్ ఎక్కువగా వుంటే సెలవు రోజుకు కూడా పొడిగించుకోవడం ఉండేది ఇప్పుడు సెలవు రోజున సమావేశం కావలసిన బ్రహ్మాండమైన తొందర ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడంలేదు ఈ రెండు రోజులూ అయిన తరువాత సోమవారం సమావేశం కావచ్చు కదా సెలవు దినమైనా యీవేళే సమావేశం కావలసిన అగత్యం ఎందుకు వచ్చిందో ముఖ్యమంత్రిగారు గానీ, మీరు గాని దయచేసి చెబితే బాగుంటుంది.

శ్రీ జె వెంగళరావు —ఆదివారం ముందు శనివారం ఎప్పుడూ వస్తూనే వుంటుంది. ఇప్పుడు రెండవ శనివారం వచ్చింది. అత్యవసర పరిస్థితి ఉన్నది కనుక యీనాడే దీనిని తీసుకురావలసి వచ్చింది.

శ్రీ కె. రంగదాసు :— ఆ అత్యవసర పరిస్థితి ఏమిటో మాకు అర్థం కాలేదు. అత్యవసర పరిస్థితి యింతకు ముందొకసారి వచ్చింది, తమరు సమన్ చేశారు, మూడు రోజుల మీటింగు పెట్టుకున్నాము, అయిపోయింది ఇప్పుడు మళ్ళా ఏమి ప్రళయం వచ్చిందో అర్థం కావడంలేదు. ఇప్పుడు క్రొత్తగా అత్యవసర పరిస్థితి ఏమి వచ్చిందో వివరించవలసినదని నేను కోరుతున్నాను.

శ్రీ జె వెంగళరావు :— వారు బాగా తెలిసినవారు. ఏమి చెప్పాలి వారికి నేను ?

శ్రీ వంకా సత్యనారాయణ .—అధ్యక్ష మహాశయా, ఈ సవరణల గురించి నిన్న పేపర్లలో చూచాము, యీవేళ యిక్కడ టేబిల్‌మీద పెట్టిన తరువాత చదవడం జరిగింది రాజ్యాంగంలోని 71 వ ఆర్టికిల్‌ను తీసేస్తూ సవరణ చేస్తూ క్రొత్త ఆర్టికిల్ పెట్టడం, అట్లాగే 71 వ ఆర్టికిల్ కాకుండా దానికితోడు క్రొత్త ఆర్టికిల్ యాడ్ చేయడం అనేది యీ సవరణ ముఖ్య ఉద్దేశం. రాజ్యాంగంలో వున్న ఆర్టికిల్ 71 ప్రకారం ప్రెసిడెంటు వైస్-ప్రెసిడెంటు ఎలక్షనుమీద డిస్ప్యూట్ వస్తే సుప్రీం కోర్టుకు పోవచ్చు. కానీ, ప్రధాన మంత్రి గానీ స్పీకరు గాని— వీరి విషయంలో ఎలక్షను డిస్ప్యూట్ వస్తే పీపుల్స్ రిప్రజెంటేషన్ యాక్టు ప్రకారం రెగ్యులర్ ట్రయల్ చేయవలసిన పరిస్థితి ఉన్నది. ఈ రెండింటినీ కూడా యిప్పుడు మార్పు చేస్తూ, ఆర్టికిల్ 71 కి సవరణ చేస్తూ, అట్లాగే క్రొత్తగా ఆర్టికిల్ చేరుస్తూ భారత దేశంలో వున్న భారత ప్రధాని, స్పీకరు, ప్రెసిడెంటు, వైస్-ప్రెసిడెంటు— యీ నలుగురి విషయంలో కూడ ఇప్పుడున్న కోర్టు జూరిస్టిక్షన్ తీసేసి పార్లమెంటే ఒక ఫారం క్రియేట్ చేయడం కోసం ఏదైనా డిస్ప్యూట్ వస్తే దానికి రిఫర్ చేసేటట్లుగా యీ సవరణ మూవ్ చేయడం జరిగింది. ఇది నాకు అర్థమైనంతవరకూ నటిషల్‌లో దీని ఉద్దేశం ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది అన్నప్పుడు—దీనిని గురించి అందరూ కూడ పరిశీలన చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను రాజ్యాంగం ఆమోదించినప్పుడు—రాను రాను ప్రజాభివృద్ధికీ, సోషల్ ఛేంజస్‌కూ, ఎకనామిక్

ఛేంజస్‌కూ పార్లమెంటు, అసెంబ్లీలు చేసే చట్టాలను అమలుచేసే సందర్భాలలో వచ్చే ఇబ్బందులను విజువలైజు చేయనందువల్ల, రాజ్యాంగంలోనే కొన్ని మిస్టేక్స్ వుండడంవల్ల వాటిని ఆధారంగా తీసుకొని కొంత మంది ప్రజా వ్యతిరేకంగా, కోర్టులను వాడుకొని, ప్రభుత్వం తలపెట్టిన ఎకనామిక్ ఛేంజస్. సోషల్ ఛేంజస్‌కు సంబంధించిన మెజర్సు అమలుపరచకుండా గత 15 ఏండ్లుగా చేస్తున్న ప్రయత్నాలు మనం చూస్తున్నాము పైగా, దేశంలో పొలిటికల్ ఛేంజస్ వచ్చిన సందర్భంలో మాస్సివ్ వర్డిక్టు వచ్చిన తరువాత—సోషల్ ఛేంజస్, ఎకనామిక్ ఛేంజస్‌కు రిఫారమ్సు రావాలని ప్రజలంతా ఓటు చేసిన తరువాత, ప్రజాభిప్రాయానికీ, ఇచ్ఛకు అనుకూలంగా చట్టాలు తీసుకువస్తుంటే రాజ్యాంగంలో వున్న ప్రొవిజనే, ప్రొగ్రెసీవ్ చట్టాలకు అడ్డుతగలడం సర్వేసర్వత్రా అంతా ఆమోదించిన సత్యం మన పార్లమెంటు చేసిన చాలా యాక్టులు రాజ్యాంగంలోని 9 వ షెడ్యూలులో చేర్చడం జరిగింది. దీని క్రింద ఆలోచించినప్పుడు కూడ మన రాజ్యాంగం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేదని తెలుస్తున్నది. ఈ అభిప్రాయానికి అందరూ రావాలి. వస్తారని కూడ నేననుకుంటున్నాను అందుకోసమే—లా మినిస్టరు, విదేశాంగ మంత్రి కూడా స్పష్టంగానే చెప్పారు. వ్రాసుకున్న రాజ్యాంగం ఫైనాలిటీ కాదు, యీ రాజ్యాంగం సొసైటీని ముందుకు తీసుకుపోవడానికి ఉపకరణం మాత్రమే. అట్లా సమాజాభివృద్ధికి ఉపయోగపడనప్పుడు దానిని పార్లమెంటు మార్చుకుంటూ వుండాలి, ప్రజలు మార్చుకుంటూ వుండాలి, ఆల్టిమేటుగా దేశంలో ప్రజల అభిప్రాయమే ఫైనల్ అని చెప్పడం జరిగింది ప్రజాభిప్రాయం ప్రకారం చట్టాలు చేస్తున్నప్పుడు. రాజ్యాగంలోని సూత్రాలనాధారం చేసుకొని వాటికి కోర్టులు అడ్డు వస్తున్నాయి రిఫారమ్సుకు సోషల్ అండ్ ఎకనామిక్ చేంజస్‌కు రాజ్యాంగంలోని కొన్ని ఆర్టికల్సు అడ్డు వస్తుంటే వాటిని మార్పు చేసుకోవలసిన పరిస్థితి వస్తున్నది అనుకున్నప్పుడు-ఎక్కడ దేనికి అడ్డు వస్తే దానిని 9 వ షెడ్యూలులో పీస్‌మీల్‌గా వేసుకోవడం జరుగుతూవుంటే యీ సవరణలు ఎక్కువైపోయి విచిత్రమైన పరిస్థితి మనదేశంలో రావచ్చు. అందువల్ల క్రొత్త రాజ్యాంగాన్ని రచించుకోవలసిన పరిస్థితి యీనాడు భారతదేశంలో ఏర్పడిందని మేము భావిస్తున్నాం. రాజ్యాంగంలో వున్న పెద్ద బాటిల్‌నెక్ ఏమంటే-ప్రాపర్టీని ఫండమెంటల్ రైట్‌గా గుర్తించడం జరిగింది. దానివల్ల యీ దేశంలో వేలకోట్ల కొలదీ రూపాయల విలువ గల ఆస్థి సంపాదించుకోవచ్చు నిలువచేసుకోవచ్చు దానిని ఎవరైనా ముట్టుకుంటే ఫండమెంటల్ రైట్ క్రింద వారు కోర్టుకు పోతున్నారు. ఎవరైనా ఎంత ఆస్థి అయినా పేకరించుకోవచ్చు అనే ఫండమెంటల్ రైట్ యీ దేశంలో పేదవారికి న్యాయం చేకూర్చులనే ప్రతి ప్రయత్నానికి అడ్డు వస్తున్నది. లాండు రిఫారమ్సు యాక్టు మనకు అనుభవంలో ఉన్నది. హరిజనులకు ఇంటి స్థలానికి భూమి ఎక్వయిర్ చేయాలన్నప్పుడు కోర్టుకు పోవడంవల్ల 20 సంవత్సరాలకు కూడా అది పరిష్కారం కాని సంఘటనలు ఎన్నో వున్నాయి. తిండి, బట్టకు గ్యారంటీ విడిచి పెట్టి నాకవీసం

నివేశన స్థలానికైనా-చిన్న యింటిస్థలం యివ్వడానికైనా 20 సంవత్సరాలు పట్టిన ఘటన 10-55 a.m. లున్నాయి. ఇప్పుడు ఒక పరిస్థితి వచ్చింది నిశ్చితంగా శాసన సభలు, పార్లమెంటు డైనమిక్‌గా చొరవ తీసుకుని ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుకూలమైన రాజ్యాంగాన్ని తిరిగి రచన చేయవలసిన సమయం వచ్చిందని మనవిచేస్తున్నాను డైరక్టివ్ ప్రిన్సిపల్స్‌లో చెప్పిన వాటికి ఫండమెంటల్ రైట్స్‌లో ఉన్న వాటికి మధ్య ఘర్షణ మొదటినుంచి వస్తూనే ఉంది. డైరక్టివ్ ప్రిన్సిపల్స్ ఆధారంగా చేసుకుని ఆస్థి కలిగి ఉన్నప్పటికి సమాజ అవసరాలకు ఆస్థిని తీసుకునే హక్కు ఎన్నికైన ప్రతినిధులకు ఉండాలి. ప్రధానమైన ఈ మార్పు రాజ్యాంగంలో వస్తుందని అనుకున్నాము. అది ఇప్పుడు రాకపోయినా మరొక సెషన్‌లోనైనా పిలిచి ఆటువంటి మార్పు తీసుకువస్తే చాలా సంతోషించడమే కాకుండా ప్రజలు హర్షిస్తారని మనవిచేస్తున్నాను ఆస్థి హక్కు అనేది ప్రాథమిక హక్కు కాదంటే కొంతమందికి కష్టంగానే ఉంటుంది కొంతమంది అటుప్రక్క ఉన్న వారికి కష్టం కలిగించవచ్చును. వారికి కంగారు కలిగించవచ్చును. కాని దేశాన్ని ముందుకు తీసుకుపోవాలన్నా, 1972 లో ఇందిరా గాంధీకి ఇచ్చిన మాసివ్ మాండేటును ప్రజలు ఆశించిన విధంగా అమలు చేయాలన్నా అటువంటిది చేయకతప్పదు. ఈ దేశంలో సోషలిజమ్ లేదా సోషలిజం లాంటి దానిని అమలు చేస్తామని ప్రభుత్వ పక్షం వారు కమిట్ ఐనారు ప్రస్తుతం ఉన్న రాజ్యాంగాన్ని ఉపయోగించుకుని రాజ్యాంగం లేకుండా డిక్టేటరుషిప్ లోనికి తీసుకువెళ్లే ప్రయత్నాన్ని ఎదుర్కోవలసిన పరిస్థితి మనకు వచ్చింది అందువల్ల రాజ్యాంగంలో ప్రధానమైన మార్పులు తీసుకురావాలి, లేకపోతే మనం అనుకున్న గమ్యం చేరలేమని మనవి చేస్తున్నాను. ఇటువంటి సవరణలు చేసినంతమాత్రంచేత ఎమర్జెన్సీ పెట్టినంత మాత్రంచేత అది సాధ్యపడదు దేశంలోని ఉత్పత్తికి సామాన్యులు అందరూ బాధ్యులనేది అర్థం చేసుకోవాలి వారికోసమే కదలాలి అప్పుడే రియాక్షనరీ ఫోర్సెస్‌ను దెబ్బ కొట్టగలము మనం అనుకున్న గమ్యాన్ని చేరగలము ఆటువంటి ప్రయత్నం కనపడడం లేదు ప్రధానమంత్రి అంటే 60 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తుంది ఆమె ఒక ఎన్నిక వివాదంలో సింగల్ జడ్జి ముందుకు వెళ్లినప్పుడు చేసిన క్రాస్ ఎగ్జామినేషన్ ఎంత అవభ్రంశంగా తయారైనదో తెలిసినదే. ఆమెకే కాక దేశానికి మొత్తం స్త్రీ జాతికి అప్రతిష్ఠకరంగా క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. ఒక చట్టాన్ని ఆధారం చేసుకుని ప్రపంచంలో మన దేశానికి మన గౌరవానికి భంగం కలిగించే ప్రయత్నం జరిగింది ఆటువంటి ప్రయత్నం చేసే శక్తులు దేశ విచ్ఛిన్న కరమైన శక్తులు తప్ప మరేమీ కాదు. ప్రధాన మంత్రి కాని స్పీకరు కాని ప్రెసిడెంటు కాని వైస్ ప్రెసిడెంటు కాని ఎన్నికకు సంబంధించిన వివాదం వచ్చినప్పుడు పార్లమెంటు లా ప్రకారం ఏర్పడిన కమిటీ చూడవలసిందే తప్ప కోర్టులు, క్రాస్ ఎగ్జామినేషను ఇటువంటివి కుదరవు. అందువల్ల ఇటువంటి పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితిని వినియోగించుకుని ఎకనమిక్ రిఫారమ్స్ తీసుకువస్తే ప్రజానీకం హర్షిస్తారు అది సరైన పద్ధతి అని మనవిచేస్తున్నాను. కొంతమందికి కొన్ని అనుమానాలుండ

వచ్చును ప్రధాన మంత్రికే ఇమ్యూనిటీ ఇవ్వాలా, శాసన సభ్యులకు ఎందుకు ఇవ్వకూడదని కొంతమంది అప్పుడే సర్కాస్టిక్‌గా మాట్లాడుతున్నారు మన రాజ్యాంగంలో ప్రపోర్షనల్ రిప్రెజెంటేషన్ పద్ధతి ప్రవేశపెడితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది ప్రపోర్షనల్ రిప్రెజెంటేషన్ పద్ధతిలో పార్టీలు కంటెస్టు చేస్తాయి. పార్టీలే జాబితాలు ఇస్తాయి. వచ్చిన వోట్లు ప్రకారం ఆయా పార్టీ ప్రతినిధులు అధికారంలోనికి వస్తారు. మాల్‌ప్రాక్టిసెస్‌కు అంతగా వీలుండదు క్రొత్త రాజ్యాంగంలోనైనా అటువంటి పద్ధతి ప్రవేశపెడితే చాలా లోపాలను అరికట్టిన వారం అవుతాము. ఎన్నికలలో డబ్బు ప్రభావాన్ని కూడా అరికట్టిన వారం అవుతాము చాలా దేశాలలో 18 సంవత్సరాలు నిండిన వారందరికీ వోటింగు హక్కు ఇవ్వడం జరిగింది. ప్రపోర్షనల్ రిప్రెజెంటేషను పద్ధతితో పాటు 18 సంవత్సరాలు వచ్చిన వారికి వోటు హక్కు కూడా కల్పిస్తే అనేక లోపాలను తగ్గించడమే కాకుండా రియాక్షనరీ ఫోర్సెస్ ఆన్‌స్లాట్‌ను కూడా తగ్గించడానికి వినియోగపడుతుందని మేము అనుకుంటున్నాం రాడికల్‌గా మౌలికమైన మార్పులు రాజ్యాంగంలో తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడింది. దానికి ఇది ప్రథమ సోపానంగా అనుకుంటున్నాం దీనిని నేను బలపరుస్తున్నాను తొమ్మిదవ షెడ్యూలులో కొన్నింటిని చేర్చి ఉన్నారు ప్రభుత్వం భూసంస్కరణల చట్టం తెచ్చినా, మైన్స్ తీసుకున్నా, ఏమైనా సిక్ మిల్స్ తీసుకున్నా, ఫండమెంటల్ రైట్స్ క్రిందకు తీసుకువచ్చి టార్పెడో చేయడం మనకు తెలిసినదే అత్యవసర పరిస్థితిలో మనం ఉన్నప్పటికీ, కొన్ని పరిశ్రమల వారు ఎలక్ట్రిసిటీ సప్లయి ఉన్నప్పటికి సరుకు ఎక్యుములేట్ అయి ఉందనే కారణంతో వర్కర్లను ఉద్యోగాల నుండి తీసివేస్తున్నారు. లే ఆఫ్ ప్రకటిస్తున్నారు మీసా క్రింద అరెస్టు చేస్తామని ప్రకటనలు చేస్తున్నారు కాని అటువంటి వారిని మన రాష్ట్రంలో ఎంతమందిని మైసా క్రింద అరెస్టు చేస్తారని ముఖ్య మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ జె వెంగళరావు :—మేము అనలేదే అట్లా? మైసా అనేది జాగ్రత్తగా వాడాలి. ప్రతివారి మీద ఎట్లా ఉపయోగిస్తాం?

శ్రీ వంకా సత్యనారాయణ :—దాని స్పిరిట్ అర్థంచేసుకుని చేయవలసి ఉంటుంది. దేశంలో ఉత్పత్తికి శాంతి భద్రతలకు రియాక్షనరీ ఫోర్సెస్ ముప్పు తెచ్చాయని చెబుతున్నాం కదా. ఈ విధంగా లాభాలు తగ్గిపోతాయని వర్కర్లను ఉద్యోగాలనుండి తొలగించి లే ఆఫ్ ప్రకటిస్తే ఉత్పత్తి దెబ్బ తినడం కాదా అని అడుగుతున్నాను. ఈ పరిస్థితి వినియోగించుకుని వారు ఇంకా ఎక్కువ లాభాలు రావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇందిరా గాంధీ ప్రకటనల్లో కాని ప్రెసిడెంటు ప్రకటనల్లో కాని ఇక్కడ మంత్రుల ప్రకటనల్లో కాని ఉత్పత్తి పెంచాలని ఉంది కదా. దీనికి అడ్డం కలిగిస్తుంటే ఊరికే చూస్తూ ఊరుకుంటారా? ఎవరైతే దేశ సమైక్యతకు నష్టం కలిగిస్తున్నారో వారిపై అత్యవసర పరిస్థితిని వినియోగించుకుని

కాంగ్రెసు పార్టీకి జై అని ఈ పని చేస్తున్నారు. ఇటువంటివి సటల్‌గా చూడాలి ఈ పరిస్థితిని వినియోగించుకుని వారు దేశాన్ని ప్రమాదానికి తేగలరు. మైసా వినియోగించడం ద్వారా కాని ఇటువంటి సవరణలు తేవడం ద్వారా కాని అత్యధిక సంఖ్యాకులైన ప్రజలలో ఉత్సాహాన్ని కలిగించాలి బొంబాయిలో కలకత్తాలో ఢిల్లీలో దాడులు చేసి బ్లాక్ మనీ పట్టుకుంటున్నారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—ఇక్కడ తణుకులో చేయాలి అంటారా ?

శ్రీ వంకా సత్యనారాయణ :—నిజంగా అదే అభిప్రాయమైతే చేయవచ్చును కోటానుకోట్లు బ్లాక్‌మనీ సంపాదించిన వారు మొత్తము యంత్రాంగాన్ని కరప్టు చేస్తున్నారు రాజ్యాంగాన్ని ఎవరుఅడ్డం పెట్టుకుంటున్నారో వారిమీదికి వెళ్లాలి ఈ సమస్యను ఎదుర్కొనడానికి 9వ షెడ్యూలులో పెట్టాము ప్రజా శక్తుల విజృంభణకు అనుగుణంగా జరగాలి దోపిడీ శక్తులను అణగద్రొక్కాలి. ఉత్పత్తికి అడ్డంవచ్చే శక్తులను దెబ్బకొట్టాలి అందుకే ఎమర్జెన్సీని వాడుకోకపోతే తరువాత ప్రమాదముగా తయారౌతుంది. మీ వెనకాల ఉన్న జనానికి బీద జనానికి మేలు చేస్తుంటే అడ్డుపడిన శక్తులమీద అత్యయిక పరిస్థితిని వినియోగించుకోక పోతే దేశాన్ని ముందుకు ఎట్లా తీసుకుపోగలము నిజంగా మనం తెచ్చుకున్నది కాదు. ఎవరికైతే నష్టంవచ్చిందో వారే దానిని తెచ్చుకున్నారు. ఇప్పుడు వాక్ స్వాతంత్ర్యాన్ని అడ్డంపెట్టుకుంటున్నా బలపరచవలసి వస్తున్నది. మా పత్రికలో ఎమర్జెన్సీ యొక్క ప్రయోజనాన్ని ప్రజా వ్యతిరేకశక్తులు ఈ ఎమర్జెన్సీని ఎలా వాడుకుంటున్నారో వివరిస్తూ వ్యాసాలు వ్రాస్తే వాటినికూడా ఆఫీసర్సు విమర్శ అని చెప్పి పీకేస్తున్నారు అవి జాగ్రత్తగా చూడాలి మనం మా సెన్‌ను ఎడ్యుకేట్ చేయకపోతే తప్పనిసరిగా దీనిని రీయాక్షనరీ ఫోర్సెస్ వాడుకుంటారు. దేశాన్ని ముందుకు తీసుకొని పోవడానికి డెమాక్రాటిక్ సోషలిజంను ఎస్టాబ్లిష్‌చేసి రియాక్షనరీ ఫోర్సెస్‌ను భారత దేశం నుంచి వెళ్లగొట్టాలి రియాక్షనరీ ఫోర్సెస్ ఫారిన్ రియాక్షనరీ ఫోర్సెస్ కూడా ఉంటాయి. వేయి కళ్లతో చూస్తున్నారు అందుచేత జాగ్రత్తగా ఉండాలి. ప్రజల అభివృద్ధి కోసం ఎమర్జెన్సీని వినియోగించాలి. అందుకోసం వినియోగపడే శక్తులను రంగులో పెట్టాలని విజ్ఞప్తి చేస్తూ ఈ అమెండుమెంటును బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను 11-05 a m

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు) —అధ్యక్షా. న్యాయశాస్త్రం ప్రకారం ప్రజాస్వామ్యంలో కొన్ని కొలతలున్నాయి ఆ కొలతలు ఈనాడు చెడిపోయేటటువంటి ప్రమాదం వచ్చింది. మొదటిది ఏమిటంటే తమకు తెలుసును. న్యాయ శాస్త్రంలో చట్టానికి మించి ఏ వ్యక్తీ ఉండకూడదు చట్టందృష్టిలో అందరూ సమానం అని ప్రాథమిక సూత్రం దానికి ఈనాడు ప్రమాదం సంభవిస్తున్నది అంటే యిది వ్యక్తులమీద అని కాదు గాని మొత్తంమీద ప్రజాస్వామ్యానికి వచ్చే ప్రమాదమని స్పష్టంగా గుర్తుచేస్తున్నాను. ఇది చాలా దారుణమైన ప్రమాదాలకు దారితీయవచ్చు. శ్రీమతి ఇందిరాగాంధీగారి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్నానని దురభిప్రాయ పడవలసిన అవసరంలేదు శ్రీమతి ఇందిరాగాంధీగారి నాయకత్వంలో దేశం ముందుకు పోతుం

దవేది ఎవరూ కాదనే విషయంకాదు. చేసిన మంచిపనులను బలపరుస్తున్నారు ప్రజలు. కాని మంచిపని చేస్తున్నవి బలపరుస్తున్నారని చేసిన ప్రతిపనీ మంచిఅని ఏమిచేసినా సహించాలనడం ప్రజాస్వామ్య లక్షణం కాదు. ఇది చాలా దారుణమైన విషయం. ఇప్పుడు కొన్ని ప్రోగ్రెసివ్ లెజిస్లేషన్సు చేస్తుంటే కోర్టులు అడ్డంవస్తున్నాయన్నారు. కాన్‌స్టిట్యూషను పాసుచేసిన మరుచటి సంవత్సరంలోనే సంభవించింది. ఇనాం అబాలిషను అక్టు యుపిలోను బీహారులోను చేస్తే వాటిని చెల్లవని హైకోర్టు తీర్పు యిచ్చినమీదట 9 వ షెడ్యూలులో చేర్చారు. ఇట్లాగ ప్రతిసారి చేర్చుకుంటారు. ఎవరూ కాదనడం లేదు. అది అవసరంకూడా. అమెండు చేయడంలో ప్రిన్సిపుల్ కోసం రాజ్యాంగాన్ని అమెండు చేయకూడదని ఏమీలేదు. ఒక ప్రిన్సిపుల్ కోసం అమెండు చేస్తే ప్రజాస్వామ్య లక్షణం ఔతుంది వ్యక్తులకోసం చేస్తే అది డిక్టెటర్ షిప్ లక్షణం ఔతుంది అటువంటి ప్రమాదం ఈనాడు వచ్చింది ఎందుచేతనంటే ఇందులో డిస్క్రిమినేషన్ వచ్చింది. వ్యక్తులను మినహాయిస్తున్నారు కనుక డిస్క్రిమినేషన్ ఔతుంది. ఎలక్షను చట్టానికి కొంతమంది మాత్రం అతీతులు అంటే ప్రెసిడెంటు వైస్ ప్రెసిడెంటు స్పీకరు, ప్రయి మినిస్టరు మాత్రమే అతీతులు అంటే అది డిస్క్రిమినేషన్ క్రిందకి వస్తుంది అందరికి ఎందుకు వర్తింపచేయ కూడదు? అక్కడ డిప్యూటీ స్పీకరుకి మన స్పీకరుకి, డిప్యూటీ స్పీకరుకి వర్తింప చేయవచ్చు. ఎవరికైతే అడ్డం వస్తుందో వారందరికి వర్తింపకుండా చేస్తే సరిపో తుంది కాని ఒక కేటగరీవారికి మాత్రమే అన్వయించేటట్లు చేయడంవల్ల అమెండు మెంటులో డిస్క్రిమినేషన్ కనిపిస్తుంది. అమెండుమెంటులోనే ఒక డిస్క్రిమి నేషను కనిపిస్తుంది ప్రెసిడెంటు వైస్‌ప్రెసిడెంటు ఒక కాటగరీ చేశారు. ప్రయి మినిస్టరు స్పీకరు ఒక కేటగరీ చేశారు. వారి ఎలక్షను జరిగితే ప్రెసిడెంటు అండ్ వైస్ ప్రెసిడెంటు ఎలక్షను మాత్రమే క్వాశ్చనుచేస్తూ కోర్టుకు వెళ్లకూడదని ఉంది ప్రైమ్ మినిస్టరు, స్పీకరు విషయం అట్లాకాదు. వారు ఎలెక్టు అయినతరువాత ప్రైమ్ మినిస్టరు స్పీకరు ఒరిజినల్ ఎలక్షనుకూడా క్వాశ్చను చేయకూడదు. ప్రెసి డెంటు అయిన తరువాత ఆయన ఒరిజినల్ ఎలక్షను క్వాశ్చను చేయవచ్చు దీని ప్రకారం. వైస్ ప్రెసిడెంటు ఒరిజినల్ ఎలక్షనుకూడా క్వాశ్చను చేయవచ్చు. ఒరిజినల్ ఎలక్షన్ బై వుచ్ హి వజ్ ఎలక్టెడ్ అది క్వాశ్చను చేయవచ్చు ప్రైమ్ మినిస్టరును స్పీకరును ఈ అమెండుమెంటులోనే ప్రత్యేకంగా చూడడంవల్ల తక్కిన యిద్దరికి డిస్క్రిమినేషను జరగిందని నేను యింటర్ ప్రెటేషను చేస్తే రీయాక్షనరీ యింటర్‌ప్రిటేషను చేస్తున్నానంటే అది వక్రభాష్యం ఔతుంది. ఒకటి చెప్పాలి. ఇది యింటర్నల్ తగాదాగా తయారైనది కాన్‌స్టిట్యూషను అంటే అది ఎవరు పాస్ చేశారు? ఇట్ ఈజ్ పాస్టు బై ది పీపుల్ పార్లమెంటు పాస్ చేస్తుంది ఈ హౌస్ పాస్ చేస్తుంది మనం చేసే పనులకు మన చట్టాలే అడ్డం వస్తున్నవంటే అంతకంటే హాస్యాస్పదం వేరే ఉండదు. చట్టాలంటే ఏమిటి? దే ఆర్ చిల్డ్రిన్ ఆఫ్ అవర్ హౌసెస్—ఎయిదర్ పార్లమెంట్ ఆర్ లెజిస్లేచర్. మనం చేసే పనులకు చట్టాలు ఆడ్డం రావడం అంటే లోపం ఎక్కడ

ఉంది ? మనం సరిగా పాస్ చేయకుండా ఉండైనా ఉండాలి లేకపోతే మనం బ్యాడ్ లాస్ అయినా చేస్తూండాలి ఈ రెండూ కాకపోతే కాన్‌ప్లిక్టు రావడానికి వీలు లేదు. అటువంటప్పుడు మనం చేసే పనులకు మనం చేసిన చట్టాలు అడ్డంగా ఉన్నాయి కనుక వర్తించకూడదంటే సెల్ఫ్ కాంట్రడిక్షన్ అవుతుంది ఇది చాలా బ్యాడ్ ఎగ్జాంపిల్ గోఖలేగారు వేగరీస్ ఆఫ్ లా అన్నారు. వారు అలా అనడం ఆశ్చర్యంగానూ అసహజంగానూ ఉంది గోఖలేగారు బొంబాయి హైకోర్టు జస్టిసుగా ఉన్నారు. All these days he was presiding over these vagaries of Law, till he retired. వారు పార్లమెంటు మెంబరు కాగానే వేగరీస్ ఆఫ్ లా అయినవా ? All these laws emanate from us, they are passed by us, they do not come from ethereal sky గోఖలేగారు ఆ మాట అంటే అసమంజసంగా ఉంది మనం అనుకున్నటువంటి పనికి అనుకూలంగా లా ఉంటే మంచి చట్టం అనీ లేకపోతే వేగరీ అంటే దీనివల్ల ప్రమాదం ఒకటి ఉంది కోర్టు నుంచి తీసివేసి వేరే చోట అప్పచెబుతామంటే గోఖలేగారి ఉపన్యాసంలో చెప్పారు మా సిద్ధాంతాన్ని బలపరచేవారితో వేస్తామన్నారు. ఎలక్షను కమీషను నుంచి తీసివేసినటువంటిది వేరే బోర్డులో వేసేవారి వివరణ యిచ్చారు ఏ పార్టీగానీ ఎల్ల కాలం పదవిలో ఉంటారనుకోవడం పొరపాటు రాజకీయాలలో స్ట్రేంజ్ బెడ్ మేట్సు అవుతారు ఇప్పుడు ఎవరితో సంపర్కం పెట్టుకుంటున్నారో వారివల్లనే తరువాత ప్రమాదం రావచ్చు ఇప్పుడు చేస్తున్న సవరణ చాలా పదునైన ఆయుధం. ఆ ఆయుధం ఎల్లప్పుడూ మన చేతిలోనే ఉండదు తాత్కాలిక ప్రయోజనాల కోసం తెస్తున్న అమెండుమెంటు యిది. చాలా షార్టు సైటెడ్‌గా ఉంది ఇలా పాసు చేయడం ప్రజాస్వామ్యానికి చాలా విరుద్ధముగా ఉంది. శ్రీమతి ఇందిరాగాంధీగారు చేసే మంచి పనులను ఎవరూ కాదనడంలేదు చీఫ్ మినిస్టరుగారు ఏసాకు చాలా జాగ్రత్తగా అమలు చేస్తామన్నారు ఎవరికి వర్తింపచేయాలో వారికి బాగా తెలుసును ఎవరికి వర్తింపచేశారో వారికి తెలుసు. జాగ్రత్తకు మించిన అతి జాగ్రత్తగా ఉపయోగిస్తున్నారేమో అనుకుంటున్నాను సంఘానికి చీడపురుగులుగా తయారైన వారిపైన ఉపయోగిస్తున్నట్లు కన్పించదు వారి రాజకీయ వ్యతిరేకులమీద ఈ మీసా ఉపయోగించినట్లు కన్పిస్తున్నది సంఘానికి వ్యతిరేకులైన గట్టివారిని చూసి బార్స్ వెనుక వుంచవలసినది 11-15 a.m.

శ్రీ జె. వెంగళరావు :—అట్లా ఉపయోగిస్తే మీరు యిట్లా మాట్లాడుతారా ?

శ్రీ యస్. వెంకటరత్నం :—ఎంత సేఫ్‌గా మాట్లాడినా వ్యతిరేకులుగా భావిస్తే మాట్లాడడము కష్టము రాబోయే ప్రమాదము గురించి మాత్రమే మనవిచేస్తున్నాను ఇటువంటి అమెండుమెంటును తీసుకురావడము ప్రజాస్వామ్యానికి అనుగుణము కాదు, ఇన్నీ చేస్తూ కోర్టులంటే వారికి నమ్మకము వున్నట్లు, డెమక్రసీ పరిధిలోనే పని చేస్తున్నట్లు చెప్పడము చాల హాస్యాస్పదముగా వుంది. కనుక ఈ అమెండుమెంటును వ్యతిరేకించక తప్పదు వ్యతిరేకిస్తున్నానని కాదు. నేనే కాదు డిసిప్లిన్ అనే

పేరుతోనో ఇంకొక పేరుతోనో దీనిని సపోర్టు చేస్తున్నామని ఆత్మవంచన చేసుకొని చెప్పే మాటలు అట్లా వుంచి, ఆత్మసాక్షిగా ప్రజాస్వామ్యమును ప్రేమించే ప్రతివారు ఈ సవరణను వ్యతిరేకిస్తారని అనుకొంటున్నాను వ్యతిరేకించవలసిన అవసరము కూడ వుందని మనవి చేస్తూ ఈ అవకాశము యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి .—అధ్యక్షా, ప్రజావసరాలకు అనుగుణముగా రాజ్యాంగమును సవరించుకొంటూ పోవడము ప్రజాస్వామ్యములో సరియైన పద్ధతి అని నమ్మేవారిలో నేను ఒకడిని ఇన్ని సవరణలు తీసుకువస్తారని విమర్శించేవారు వుంటారు ప్రజాస్వామ్యములో దేశాభివృద్ధికి, ప్రజల అవసరాలకు అనుగుణముగా అవసరము వచ్చినపుడల్లా రాజ్యాంగమును సవరించుకొంటూ పోవడము అవసరమయిన విషయము. ఈ రాజ్యాంగ సవరణను ఇంతకుముందు ఎప్పుడో తీసుకు వచ్చి వుంటే బాగుండేది ఇప్పటికే చాల ఆలస్యము జరిగిందని నా వ్యక్తిగతమైన అభిప్రాయము ఈ తీర్మానమును నేను సంపూర్ణముగా బలపరుస్తున్నాను రాజ్యాంగములో నిర్దేశించిన ప్రకారము రాష్ట్రపతి సుప్రీమ్ కోర్టు, హైకోర్టు జడ్జీలను నియమించడము జరుగుతున్నది. ఏ రాష్ట్రపతి న్యాయమూర్తులను నియమిస్తారో వారే ఆ న్యాయమూర్తుల కెదురుగా వచ్చి ఎన్నికకు సంబంధించిన విషయములో క్రాస్ ఎగ్జామినేషను చేయడము అంటే దేశానికి అధినేత అయిన రాష్ట్రపతిని అటువంటి క్లిష్ట పరిస్థితులలో వుంచడము ఎంతవరకు సమంజసముగా వుంటుందనేది మనము ఆత్మ పరిశీలన చేసుకొనవలసిన అవసరము వుంది. రాష్ట్రపతి అంటే దేశాధినేతగా వున్న వ్యక్తి. ఇతర విషయాలలో కోర్టుకు జూరిస్‌డిక్షను లేని వ్యక్తి ఎన్నికల పిటీషను విషయములో మాత్రమే కోర్టుకు లాగబడ్డము. క్రాస్ ఎగ్జామినేషను చేయబడ్డము, ఆ క్రాస్ ఎగ్జామినేషనులో కూడ అన్ని విషయాలు పరిశీలించబడ్డమనేది ఘోరమైన విషయముగా వుంటుంది. అదేవిధముగా చిన్న చిన్న టెక్నికల్ ప్లాస్‌తో పెద్ద పెద్ద, బాధ్యతగల పదవులలో వున్నవారిని అనవసరముగా కొట్టి వేయడము సమంజసముగా వుండదని అభిప్రాయపడేవారిలో నేను ఒకడిని. ప్రధానమంత్రి, స్పీకరు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి మీద సంపూర్ణమైన విశ్వాసము వుంచిన తరువాత ఎన్నికల ఖర్చు ఒక రూపాయి ఎక్కువ జరిగిందనో, వెహికిల్స్‌లో ఓటర్లను తోలారనో అభ్యర్థిమీద అపాదనచేసి బాధ్యతగల హైపోస్టులో వున్న వ్యక్తులను అనవసరముగా కోర్టుకు లాగడము సమంజసముగా వుండదు కాలమును వృధాగా దుర్వినియోగము చేయడము జరుగుతున్నది. హైపోస్టులో వున్నవారిని వ్యక్తిగత ద్వేషాలతో కోర్టుకు లాగడము జరుగుతున్నది. ఈ సవరణ సమంజసమే అని నేను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నాను కేవలము శస్థాయిలో వున్న అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధానమంత్రి స్పీకర్ కాకుండా తమబోటి ఉన్నత పదవులలో వున్నవారికి ఈ సవరణ అన్వయించి వుంటే బాగుండేది. మీకే కాదు, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడ ఈ సవరణ పరిధిలోకి

వచ్చి వుంటే బాగుంటుందనుకొంటున్నాను. ఉదారముగా వ్యవహరించి అవకాశము వుంటే పార్లమెంటులో సవరణను తీసుకువస్తే బలపరచడానికి సిద్ధముగా వున్నానని మనవి చేస్తున్నాను

Smt. J Eswari Bai :—This amendment is a dangerous amendment. But, any how, I do not want to talk on this. Only a few words I want to say and I want to walk out as a protest. Speaker Sir, స్వాతంత్ర్యము వచ్చి 26 సంవత్సరములు అయినది. ఈ 26 సంవత్సరములలో రాజ్యాంగానికి 39 వ సవరణ తీసుకువచ్చారు ఎప్పుడు అనుకూలముగా వుండదో అప్పుడు ఒక అమెండుమెంటు ఈ విధముగా తీసుకువచ్చేదానికి బదులు క్రొత్త రాజ్యాంగమును తయారుచేస్తే బాగుంటుందేమో అనుకొంటున్నాను. ప్రధానమంత్రి, లోకసభ స్పీకర్, ప్రెసిడెంటు వైసు ప్రెసిడెంటు వీరు మాత్రమే ఎలక్టెడ్ మెంబర్లా ? వీరి విషయములో మాత్రమే కోర్టులో క్వశ్చన్ చేసే హక్కు లేదని అన్నారు. మేమందరం కూడ ఎలక్టెడ్ మెంబర్లమే ప్రెసిడెంటు, వైసు ప్రెసిడెంటు, ప్రధాన మంత్రి, స్పీకరు అది కూడ లోకసభ స్పీకరు వీరి గురించే ఎందుకు వుండాలి మొత్తము ముఖ్యమంత్రులు కాని రాష్ట్రాలలో వున్న స్పీకర్సు కాని, ఈ సభలోవున్న సభ్యుల మొత్తమందరి విషయములోను సవరణ ఎందుకు తీసుకురాకూడదు ? ఇక్కడ న్యాయము వుందా అని అడుగుతున్నాను నేనే కాదు అక్కడ కూర్చున్న మెంబర్ల అభిప్రాయముకూడ అదే, నేను అయితే ఈ సవరణను వ్యతిరేకిస్తున్నాను అను కోండి అందరి గురించి సవరణ తీసుకువస్తే బాగుంటుంది. వారు ఏమీ అనలేరు. మేము అంటాము వారు లోపల పెట్టుకొని చూస్తూ వుంటారు. పార్టీలో చెప్పినా ఏ 10 సంవత్సరాలలో పార్టీనుంచి డిబారు చేస్తారని భయపడిచస్తూ వుంటారు. మాకు అయితే అటువంటి బాధలు లేవు కనుక ఓపెన్‌గా చెబుతున్నాము. ఎమర్జెన్సీ గురించి మొన్న చెప్పాను. మరల చెప్పనక్కరలేదు. హైకోర్టు జడ్జిమెంటు యిచ్చినది న్యాయముగా జడ్జిగారు జడ్జిమెంటును ఇచ్చారు. మనము ఆయనను అప్రిషియేట్ చేయాలి. జడ్జిగారు అన్ని విషయాలను చూసి తీర్పు యిచ్చారు. జడ్జీలకు ప్రిజిడిన్ వుంకదు. ప్రధానమంత్రి అని కూడ వెనుకాడకుండా తీర్పును యిచ్చారు దేశములో పేదవారికి న్యాయము లేదు డబ్బు వున్నవారికే న్యాయము వుందనుకునే రోజులలో ఈ తీర్పు వచ్చిన తరువాత కోర్టులలో న్యాయము వుందను కొన్నారు. ఆ అభిప్రాయము నిమిషములో పోయింది అన్నీ తెచ్చుకొనేది మన గురించే. శాశ్వతముగా ఆమె వుండదు. ఇంకొకరు వుండవచ్చు ఎన్నికలలో ఏమి చేసినా చేయవచ్చు. ప్రధానమంత్రి మరల ఎన్నిక కావాలి. ప్రెసిడెంటు మరల ఎన్నిక కావాలి స్పీకరు మరల ఎన్నిక కావాలి. దీ.కి ఏమి చేసినా చేసుకోవచ్చు ఎవ్వరూ క్వశ్చన్ చేయకూడదు ఇం:రాగాంధీకి ప్రజలు వ్యతిరేకముగా పోకూడదు. ఇందిరాగాంధీ చేసే పనులను వ్యతిరేకిస్తే బార్పు వెనుకకు పోతాము ఇది డెమక్రసీ ఈ డెమక్రసీలో మనము వున్నాము అటువంటి డెమక్రసీ మన దగ్గర వుంది.

11-25 a.m. మీరు ఎన్ని మార్పులు చేసినా ఈ నలుగురికి మాత్రం ఇచ్చారు వారు ఏమి చేసినా ఎవరూ ఏమీ అనకూడదు, చేయకూడదు. కోర్టులకు వెళ్ళకూడదు వారే కాదు, వుయ్ ఆర్ ఆల్ ఎలక్టెడ్ మెంబర్స్, మొత్తం మెంబర్స్ అందరకూ వర్తింపచేయాలి ప్రతి స్టేటులో ముఖ్యమంత్రికి, స్పీకరుకు, ప్రతి సభ్యునికి వర్తింపచేయాలి అప్పుడు దేరీజ్ సమ్ మీనింగ్......

శ్రీ జె. వెంగళరావు :— అట్లా చేస్తే మీరు ఒప్పుకుంటారా? అప్పుడు వాకౌట్ చేయరా?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అలా మీరు ఎనౌన్స్ చేస్తే నేను వాకౌట్ చేయను ఈ రోజు ధరలు తగ్గాయి. బ్లాక్ మార్కెట్ చేయడం తగ్గింది అని అంటున్నారు అంతా మీ చేతుల్లో వుంది కొన్ని వస్తువులపై కంట్రోలు వుండడం కొన్నిటిపై లేకపోవడం ఎందుకు? కంట్రోలు వున్న వస్తువులు అండర్ గ్రౌండ్‌లోకి వెడతాయి. ప్రతి వస్తువుపై కంట్రోలు లేకుండా చేస్తే బ్లాక్ మార్కెట్ తగ్గుతుంది మార్కెటులోకి ఫ్రీగా దొరుకుతాయి ఇందిరాగాంధిపై నేరం మోపటానికి ఇలాంటివి తీసుకొస్తే ఎవరూ మెచ్చుకోరు ఇంతకు పూర్వం ఇటువంటిది తీసుకువచ్చి వుంటే మీకు పూర్తి రిపోర్టు వచ్చివుండేది ఇప్పుడు తేవడం వల్ల సపోర్టు రాదు ధరలు తగ్గాయని అంటున్నారు నాకు ఎక్కడా కన్పించడం లేదు ఏ హోటలుకు వెళ్ళినా ధరలు తగ్గలేదు వెంగళరావుగారి వూరు కాబట్టి ఖమ్మంలో కాస్త తగ్గాయేమో, నాకు కర్నూలు నుండి బియ్యం శాంపిల్స్ వచ్చాయి, కావాలంటే వాటిని చూపిస్తాను ఎఫ్ సి.ఐ నుండి సప్లయి అయిన బియ్యం, వాటిని పశువులు కూడా తినవు వాటిపై వుండే పూత పోయింది. ఒక్క కొబ్బరినూనె తప్ప మిగతా వేటి ధర తగ్గలేదు. పేదలకు భూములు పంచుతున్నామంటున్నారు, ఎక్కడ పంచుతున్నారు? ల్యాండ్ రిఫార్మ్స్ ఎప్పుడు తీసుకువస్తారు?

There is no use of telling because of the brute majority here As a protest against this amendment, I am staging a walk-out

(Smt J. Eshwari Bai then staged a walk out)

శ్రీ కె లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) — అధ్యక్షా, దేశంలో ప్రజాస్వామ్యానికి నూతన స్వరూపం వస్తున్నది ఇప్పటి వరకూ ప్రజాస్వామ్యంలో అనుభవం వున్నవారు రాజ్యాంగ చట్టంలో అనేక లోపాలు వున్నాయని అనేకసార్లు ప్రకటించారు ఒక్క కాంగ్రెసువారు అని కాదు, అన్ని పక్షాల వారు ఆ లోపాలను సరిదిద్దాలనే కోర్కెను వెలిబుచ్చటం జరిగింది. మన దేశం ప్రజాస్వామిక పునాదులపై, అభ్యుదయ భావాలతో ముందుకు వెళ్లాలని సంకల్పించిన దేశం. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సరైన, పటుతరమైన నాయకత్వం అవసరం. రాజ్యాన్ని నడిపేవారిపై లోపాలు చూపడం ప్రతిపక్షాలకు అలవాటు అయింది. నేను వారికి ఒక విషయం చెబుతున్నాను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 27 సంవత్సరాలు అయినా ఇంత. వరకు దేశానికి బలమైన ప్రతిపక్షాన్ని ఏర్పాటు చేసుకోలేక పోయారు

విలువ గల నాయకత్వంతో కూడిన అపొజిషన్ లేనందువల్ల నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చే శక్తి సామర్థ్యాలు కోల్పోయారు ప్రభుత్వం నడుపుతున్న పార్టీకి బలమైన నాయకత్వం వుంది రాజ్యం చేస్తున్నప్పుడు ఆ నాయకత్వం మీద, వ్యక్తిగతంగా దూషిస్తూ నెగిటివ్ ఎప్రోచ్‌లో డెమోక్రసి సాధిద్దాం అనే అడుగు వేయడం ప్రారంభించారు. కోర్టుల్లో ఎన్నికల సమస్య పరిష్కార విషయంలో ఆ సమస్య వరకే పరిమితం కాకుండా కేవలం రాజకీయంగా డిస్ట్రక్టివ్ రోల్ తీసుకోవడం ప్రారంభించారు. కోర్టులో తుది నిర్ణయం రాకపోయినా క్యారెక్టర్ ఎసాసినేషన్ ప్రారంభించారు, తుది నిర్ణయం రాకముందే పునరాలోచించే సమస్య వచ్చినంత మాత్రాన పునాది హక్కు తీసివేస్తున్నారని భావించటం పొరపాటు. ఉచ్ఛ స్థాయిలో వున్న వ్యక్తి ఎన్నికలో లోపాలు వుంటే పరిశీలన చేయాలని కాదు. పరిశీలించటానికి అవకాశం వుంది వేరే వ్యవస్థ ఏర్పాటు చేసుకోవచ్చు ఏమైనా తుది నిర్ణయం రాకముందే బజారున పడటం సభ్యత కాదు ఇందిరాగాంధి ప్రధానమంత్రిగా వున్నప్పుడు ఇబ్బంది వచ్చిందని ఈ సవరణ తీసుకువచ్చారనే నేరారోపణ చేస్తున్నారు ఇక్కడ గమనించవలసింది అవసరమైనప్పుడు, అనుభవంలోకి వచ్చినప్పుడు, దృష్టికి వచ్చినప్పుడు అమలు పెట్టటానికి పూనుకోవలసి వస్తుంది. కాబట్టి 11-35 a. m.
యీ కొద్ది రోజుల నుండి రాజ్యాంగ చట్టములో అనేక మార్పులు తీసుకు రావాలనే అవసరం గుర్తిస్తున్నప్పుడు యీ మార్పు 40 వ మార్పు. ఇటీవల ప్రకటించిన ప్రకారం లేదా ఇందిరాగాంధీగారు తమ ఉపన్యాసములో చెబుతున్న విషయాలను దృష్టిలో పెట్టుకుంటే నిజంగా ప్రజాస్వామ్యం పేరుతో మధ్యదళారీలు అధికంగా లాభం పొందుతున్నారనే విషయం ఆమె దృష్టికి వచ్చింది, ఆమె పట్టుదలతో వుంది. ఆ మధ్యదళారీలను ప్రజాస్వామ్యములో ఎంతవరకు తొలగించమో అంతవరకు ప్రజాస్వామ్యం బలపడదని, గట్టిపడదని విశ్వసించేవారిలో నేను ఒకడిని కేవలం భూస్వాములవరకే అని చెప్పడం సరిపోదు, వెస్టెడ్ యింటరెస్టు, బలమైన వర్గాలకు గాక కోర్టు నుండి ఎవరికి న్యాయం కలుగుతుంది, బలవంతుడు కోర్టుకు వెళ్లి పేదావులు అయిన పెద్ద లాయర్ను పెట్టుకొని డబ్బు ఎక్కువ యిచ్చి నియమించుకుంటే వారికి న్యాయం కలుగుతుంది గాని న్యాయంగా పీడింపబడుతున్న వారికి న్యాయస్థానాలనుండి న్యాయం కలుగుతుందా? థీరిటికల్‌గా ఒక వ్యవస్థ వుండడం సరిపోదు, ప్రాక్టికల్‌గా కార్యరూపములో ప్రజలకు న్యాయం కలగేట్లు ఒక వాతావరణం నిర్మాణం చేయడం అవసరమని ఇందిరా గాంధిగారి సంకల్పం, అది వారిపైన జరిగిందని కలిగింది అంటే సరియైనది గాదు. మొదటి నుండి కొన్ని చర్యలు తీసుకుంటున్నది ఆమెగారిని అభ్యుదయ భావాలు గలవారు, అమలులో పెట్టాలనే వుత్సాహం వున్నవారు, కాని చట్టం అడ్డం వస్తున్నప్పుడు ఆ అడ్డంకులను తొలగించడానికి చర్యలు తీసుకోవడం అవసరం. అందుకని రాజ్యాంగచట్టములో యీ మార్పు, ప్రత్యేకంగా వ్యక్తిగతంగా ఆమెకు చెందినటువంటి యిష్యూ అనే సంగతి గాకుండా దేశములో ప్రజాస్వామ్యం ప్రతిష్ఠవంతంగా చేయడానికి అనేక మార్గాలలో యిదొక మార్గం. ఈ సవరణ యిదే విధంగా వుంటుందని చెప్పడానికి

నాకు ధైర్యం సాహసం లేదు, కొద్ది రోజులలో మళ్లీ పునరాలోచన జరిగేటప్పుడు మన ప్రజాస్వామ్యం ఎంతవరకు సక్సెస్ జరిగింది. దానిలో వున్న లోపాలు ఏమిటి, ఎట్లా మార్పులు చేయాలనే సమస్య వచ్చినప్పుడు యిప్పుడు జరిగేటటువంటి శాసన సభల వ్యవహారంగాని పార్లమెంటు వ్యవహారం గాని సరతృప్తికరముగా లేవని యీ ఫ్లోర్ మీద పూర్వం చెప్పాను పునరాలోచన జరిగినప్పుడు సిస్టం ఆఫ్ ఎలక్షన్ స్పీకరు గాని ప్రధానమంత్రి గాని, ఫంక్షనింగు ఆఫ్ పార్లమెంటు బాడీస్‌లో గాని అసెంబ్లీస్‌లో గాని చాలా పెద్ద మార్పులు తీసుకురావలసిన అవసరాలు వున్నవి. అప్పుడు రాజ్యాంగ చట్టములో మార్పులు వస్తాయి. యిదొక నాంది అటువంటి అభ్యుదయ భావాలు, శక్తిసామర్థ్యాలు గలవారు వున్నప్పుడు వారికి ఆటంకులు వస్తున్నప్పుడు వాటిని దూరం చేసేందుకు నాయకత్వం అవసరం కేవలం నాయకత్వం కాపాడడానికే యిది తీసుకువస్తున్నారనే మాట వేరే నాయకత్వం యివ్వలేని శక్తిసామర్థ్యాలు లేనివారు చెప్పడం, విమర్శించడం సరైనది గాదు. డెమొక్రసీని స్ట్రెంథెన్ చేసినవారు గాదు డెమొక్రసీని స్ట్రెంథెన్ చేయాలని యిప్పుడున్న నాయకత్వం చేస్తున్నది, వారి వెనుకాల ప్రజలు వున్నారు, అధిక సంఖ్యాకులుగా ఎన్నుకోబడిన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు వున్నారు. వారి నాయకత్వములో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లాలి, ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని అనుకుంటున్నప్పుడు అటువంటి నాయత్వానికి వ్యక్తిగతంగా ఎటాక్ చేయడం సరైనది గాదు. దానివల్ల డెమొక్రసీని స్ట్రెంథన్ చేసినవారము అవుతున్నామని అనుకుంటున్నాను, కాని దానిని వీకెన్ చేసినవారు అవుతున్నారు. ఈ సవరణ సరైనది ఈ సవరణలాగే అనేక సవరణలు ముందు రాగలవు ఏ ఆశయాలను దృష్టిలో పెట్టుకొని దేశము నాకంటే ముందు పోతుందో ఆ ఆశయాలకు అర్థం వచ్చే అన్ని చట్టాలకు సరైన రాజ్యాంగ సవరణలు తీసుకువస్తూ కార్యరూపములో ప్రజలలో నిజంగా మా కొరకే చేయబడుతున్నదనే భావనిర్మాణం రాగలిగేట్లు చేయగలరని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె రంగదాసు :—అధ్యక్షా, లా తెలియనివారు ఏదైనా దీని గురించి చెబితే బాగుండేదేమో, లా తెలిసినవారు కోర్టులను కించపరుస్తూ మాట్లాడితే బాధ అనిపిస్తున్నది. కోర్టులలో అన్ని అన్యాయాలు జరుగుతున్నాయని లాయర్సు ప్రకటిస్తే న్యాయాలకు అన్యాయాలకు వారే ప్రతివాదులుగా వుంటారు, కోర్టులలో న్యాయాలు అన్యాయాలు జరుగుతున్నాయంటే రెండు పార్టీలు వెళ్లినప్పుడు ఒక పార్టీకి న్యాయం, ఒక పార్టీకి అన్యాయం జరగడం సహజం కోర్టులు పనికి రావని, కోర్టులో మన దేశములో అవసరము లేదని అమెండుమెంటు తెస్తే సరిపోయేదిగదా, ఆ పద్ధతిలో గాకుండా అవసరం వున్నంతమేరకు కోర్టులు సక్రమంగా పని చేస్తున్నాయి, అవసరానికి సరిపోనప్పుడు కోర్టులు సక్రమంగా పని చేయవు, అలహాబాదు హైకోర్టు జడ్జిమెంటు తరువాత యీ పరిస్థితులు అన్నీ వచ్చాయి, అంతకుపూర్వం యీ ఆలోచనలు ఎవరికి లేవు, నిజంగా అత్యున్నతమైన స్థానములో అధ్యక్షస్థానములో వున్న వి. వి. గిరి గారు తమ ఎలక్షన్ పిటీషన్ సందర్భములో కోర్టుకు స్వంతంగా వెళ్లి మూడు రోజులు సాక్ష్యం యిచ్చారు

వారు కోర్టుల యొక్క విలువను పెంచారు అదే పద్ధతిలో మన ప్రధాన మంత్రిగారు కోర్టుకు స్వయంగా వెళ్ళి కోర్టులో సాక్ష్యం యిచ్చి వారు కూడా కోర్టుల విలువను పెంచారు. అధ్యక్షులు, ప్రధాన మంత్రిగారు కోర్టులను అర్థము చేసుకొని కోర్టుల విలువను పెంచడానికి ప్రయత్నం చేస్తే మనం మాత్రం వాటిని కించపరచే ప్రయత్నం చేస్తున్నాం. పార్లమెంటులో ఆర్టికల్స్ మార్చడానికి వుద్దేశించి న్యాయశాఖమంత్రి గారు ప్రవేశపెట్టారు. సహజంగా ఆమోదింపబడుతవి సందేహం లేదు, యావత్తు భారతదేశంలోఅన్నిరాష్ట్రాలుఆమోదిస్తాయి, అయితే అంతమాత్రంచేత నిజంగామనము సక్రమంగాచేస్తున్నాము న్యాయంచేస్తున్నాము. అని అనుకోడానికి లేదు ఒక వేళయీకేసు రాకముందు లేక యీ కేసు నిర్ణయం అయిపోయిన తర్వాత యింటువంటి రాజ్యాంగ సవరణ తెస్తే అర్థం వుండేది. 11వ తేదీనాడు సుప్రీంకోర్టులో విచారణకు వున్నప్పుడు 11వ తేదీలోగా పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించి స్టేట్సు రాటిఫై చేయాలనే వుద్దేశముతో దీనిని హరీబరీగా సెలవు రోజున అసెంబ్లీని పిలిచి చేస్తూ వుంటే నిజంగా ప్రజాస్వామిక సూత్రాలకు నూటికి నూరు పాళ్లు కట్టుబడి చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదం అనక తప్పదు ఇది ఏదైనా ప్రతి దానికి ఒక ఆచారం అయిపోయింది, ప్రైమ్‌మినిష్టరుగారిని పొగడడం. ఆమె గారికి వున్న అధికారాలను పురస్కరించుకొని దేశానికి మంచో చెడో చేస్తున్నది, కాని వారి పదవికి సంబంధించిన వ్యవహారం ఎలక్షన్‌సంబంధించినవ్యవహార నడుస్తూవుంటే యిది తీసుకురావడానికి వీలు లేదు, 11వ తేదీనాడు విత్‌డ్రా చేసుకోడానికి యిది అవకాశంకల్పిస్తున్నది ఈవిధముగా సవరణ చేస్తూ, దీనిని ప్రజాస్వామికముపైన విశ్వాసములేనివారు, రియాక్షనరీస్ వ్యతిరేకిస్తున్నారని, ప్రజాస్వామికవాదులు సమర్థించక తప్పదని కొందరు మిత్రులు అంటున్నారు కాని ఒకప్పుడు వారుకూడా ప్రభుత్వానికి అనండి, దేశానికి అనండి రియాక్షనరీ ఫోర్సెస్‌గా భావింపబడినవారే యిప్పుడు కాలం మారినకొద్ది ప్రో-కాంగ్రెస్ అయినారు, మళ్ళీ ఏమి అవుతారో చెప్పలేము మనం చేసింది ప్రపంచం కూడా చూస్తుంది, ప్రెస్ నుండి రాకపోయినా ఏమి జరుగుతుంది అనేది ప్రపంచానికి తెలిసినప్పుడు భారత దేశములో ప్రజాస్వామ్యం నూటికి నూరుపాళ్ళు నడుస్తున్నదనేదానికి అర్థం వుండదు, ప్రపంచం అలా భావించే పరిస్థితులు వస్తున్నాయి అలహాబాదు జడ్జిమెంటు తర్వాత సుప్రీంకోర్టుకువెళ్ళి స్టే ఆర్డరుతెచ్చుకుంటే—అది కూడా కండిషనల్ స్టే ఆర్డరు వచ్చిన తరువాత యీ తీర్పులో కూడా వ్యతిరేకంగా వస్తుందనే భయముతో చేస్తున్న మార్పు తప్ప నిజంగా యిదివరలో ప్రధానమంత్రి వుద్దేశము, ఆలోచనలు యిలా వుండినవి, వీలు పడలేదు అని చెప్పడం హాస్యాస్పదం. ఏమైనా రాజ్యాంగ సవరణ తెచ్చారు, మోటు సామెతవుంది, వంటయింటి కుందేలును ఎప్పుడైనా కోసుకొని వండుకొని తిన వచ్చునని నిజంగా ఇంత మెజారిటీ లేకపోతే ఇలాంటిసవరణలు తీసుకొని వచ్చేవారుకాదు. 11-45 a. m.
ఇప్పుడు అపోజిషనువారు వ్యతిరేకించినా, సపోర్టుచేసినా దానికి పెద్దగా విలువలేదు, మెజారిటీ ఉంది కాబట్టి మీరు ఇచ్చేస్తారు. ఇందాక మిత్రులు చెప్పినట్లు ఏ అపోజిషను పార్టీ కూడా పటిష్టమైన ఒక నాయకుడిని ఇవ్వలేకపోయింది. నాయకుడిని ఇవ్వగలిగి

నప్పుడు ఆ మాట రావడానికి వీలులేదు మెజారిటి ఉంటేనే నాయకుడినిఇవ్వగలిగింది కాంగ్రెస్ అధినేతలు పుట్టినటువంటి గుజరాత్‌లో మొన్నటి ఎలక్షన్సులో ప్రజలు ఏమి తీర్పు యిచ్చారు ? కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అక్కడున్న ప్రజలు తీర్పు ఇవ్వలేదా ? బహుశా మొత్తం దేశంలో అలాగే తీర్పు ఇవ్వవచ్చు ఒక గొడుగు క్రింద బ్రతక గలుగుదాము లేకపోతే ఏమి అయిపోతామో అనే ఉద్దేశంతో ఇట్లాగమాట్లాడుతున్నారు. దేశ పరిస్థితులు మారతాయి పురి ఎక్కువపెడితే త్రాడు తెగిపోతుంది. ఏదైనా పరిమితంగానే ఉండాలి. పరిమితాన్నిమించి చేస్తున్న ఏవైనా ఏ ప్రభుత్వానికైనా అనుకూలంగా మారుతాయని అనుకొనడానికి వీలులేదు ఇంత మెజారిటీ ఉన్న ఈ శాసన సభలో నోటిమాటద్వారా కాకుండా, చేతులు ఎత్తడంద్వారాకాకుండా సీక్రెట్ బ్యాలెట్ ద్వారా ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు ఓటింగు పెడితే ఫలితాలు ఎలాగుంటాయో తెలుస్తుంది

శ్రీ జె వెంగళరావు .—సీక్రెట్ బ్యాలెట్ పెడితే మీ ఓటు మాకే పడుతుంది,

శ్రీ కె. రంగదాసు .—సీక్రెట్ బ్యాలెట్ లేకపోయినా మావాళ్లు కొంతమంది మిమ్మల్నే సపోర్టు చేస్తున్నారు మనస్సులో ఈ విధానం తప్పు అని అనుకున్నా పార్టీ డిసిప్లిన్ క్రింద బలపరుస్తున్నారు తప్ప అంతకన్నా ఏమీ లేదు. ఆర్టికల్ 329 (ఎ) లో ఈ రోజున దాదాపు 39 చట్టాలు—కేంద్రం చట్టాలు అయితే నేమి రాష్ట్ర చట్టాలైతే నేమి పెడుతున్నారు వీటిని వ్యతిరేకించే అవసరం నాకులేదు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అయిన ఈ సవరణ తీసుకొని రావడం మంచిదికాదు. అయినా ఇప్పుడు వారి ఉనికికి అవసరం కనుక అలాంటిదానిని తెచ్చినందుకు విచారం వెల్లడిస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి (కమలాపూర్) :—అధ్యక్ష మహాశయా, 10 రోజుల క్రితం కాన్‌స్టిట్యూషను అమెండుమెంటుకోసం శ్రీ వెంగళరావుగారు సమావేశం ఏర్పాటు చేసారు. అప్పుడు ఏకగ్రీవంగా పాస్ ఆయినట్లు చెప్పారు ఈ సోషలిస్టు సమాజంలో ఎవరి పాత్ర ఏమిటో-లెజిస్లేచరు ఏమి చేయాలి, జుడీషియరీ ఏమి చేయాలి, ఎగ్జిక్యూటివ్ ఏమి చేయాలి అని ఆలోచించాలి. సోషలిస్టు యూనియన్ పబ్లిష్‌చేసిన కొన్ని పుస్తకాలు మనం చదివాము. నేను ఒక పుస్తకంనుంచి కొన్ని వాక్యాలు చదివి వినిపిస్తాను.

Socialism is not only about equality ; it is also and even more fundamentality, about freedom. The only way of expressing the equality we seek is, as we have seen, in terms of freedom. The very phrase 'equality of opportunity' means fair shares of freedom, for every opportunity is a freedom, a chance to choose and to act according to one's choice. Just because freedom is the correct possession of man, socialists have wanted it fairly distributed in the precious monopoly of the few.

Even the worst of tyrants does not deny the value of freedom for himself. What he denies is freedom for others. He extends his

freedom to do what he chooses by stealing the freedom of his subjects Every tyrany, indeed every form of exploitation, is a faith of freedom Just as a rbber stands with a gun and strips his victim of his property so-- though perbaps less conspicuously -- a dictatorship or a class or a social group, can use its power to enlarge its own freedom of stripping away the liberties of others The struggle for equality is a struggle against the violation of other people's freedom

This is about the freedom. ఇప్పుడు జాతీయ నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధిగారికీ అధికారాలు తక్కువ వుండె వెనుకటి రాజులు, రారాజులు ఏలిన కాలంలో King can do no wrong వారు దైవాంశ సంభూతులు వారు ప్రజలకొరకు ఉద్భవించారు. కొంతకాలం తరువాత విప్లవాలు వచ్చాయి మొదట్లో ఫ్రెంచిలో విప్లవం వచ్చింది. దానితో ప్రజలకు సమాన హక్కులు, సమాన బాధ్యతలు ఇచ్చారు. మార్క్స్ ప్రపంచంలో పెద్ద విప్లవం తెచ్చాడు. మార్క్స్ విప్లవం వచ్చింది ఇందిరాగాంధి కోసం కాదు. కాన్స్టిట్యూషనును ప్రజలు ఏర్పాటు చేసుకున్నారు ఈ స్వల్ప కాలంలో ప్రజలను అడుగకుండా 40 అమెండుమెంట్సు చేసుకున్నాము అది ప్రజల సొత్తు అది మార్చేది ఇక్కడ కూర్చున్నవారు కాదని మనవిచేస్తున్నాను దీనిని కాంగ్రెసు వారు తమ స్వలాభాలకోసం వినియోగించుకొంటున్నారు కాన్స్టిట్యూషను అమెండ్మెంటు చేయడానికి పార్లమెంటుకు కూడా అధికారం లేదని మనవిచేస్తున్నాను 34% ప్రజలతో ఎన్నికైన ఈ కాంగ్రెసువారు దీనిని ఎట్లాగ మార్చగలుగుతారు ? ఆ 34% కూడా ఇందిరా కాంగ్రెస్కు రాలేదు. అందులో 10% కాంగ్రెస్వారు దీనిని గుత్తాధిపత్యంగా తీసుకొని కాన్స్టిట్యూషనుకు అమెంటుమెంటు చేస్తే ప్రజలు ఎట్లాగ ఊరుకుంటారు ? ఇప్పుడు మీరు అసలు ప్రెస్సే లేకుండా చేస్తున్నారు. శ్రీ వంకా సత్యనారాయణగారు చెప్పినట్లుగా మాస్లో డిస్కషన్ రావాలి ఈ అమెండుమెంటు కోరుతున్నామని ప్రజలకు చెప్పాలి కాని అది జరగడం లేదు 20 పాయింట్సు ఫారమ్యులా వచ్చింది దానిలో పోటీలు అమలు చేయడానికి కాదు. వెంగళరావుగారు వారిని ఆరెస్టు చేయడం లేదు. వీరిని ఆరెస్టు చేయడంలేదని చెప్పడం తప్ప మాకు ఇంత భూమి మిగిలింది దానిని ఇస్తున్నామని ఎవరూ చెప్పడం లేదు. శ్రీమతి ఇందిరాగాంధి గారు ఎట్లాగ ప్రభుత్వానికి వచ్చింది. ఏమి చేస్తున్నది అందరికి తెలుసు. కాషస్ ఓటు అని ప్రభుత్వానికి వచ్చినప్పుడు ఎందుకు దీనికి కాన్షస్ ఓటు ఇవ్వకూడదు ? భారతదేశాన్ని వారి కుటుంబ డైనింగ్ టేబుల్గా వాడుకొంటున్నారని ఒక పార్లమెంటు మెంబరు అన్నారు. ఇప్పుడు శ్రీ వెంగళరావు గారు మంచి రొట్టె పెడతామని, జాగాలు చేసి గుడిసెలు కడతామని అంటున్నారు. మంచిదే. Political struggle includes economic struggle.అది చాలదు. హిరణ్యకసిపుని, ప్రహ్లాదుని కథలు విన్నాము. 11-55 a. m

కథలు కావు జరిగిన విషయం కూడా. హిరణ్యకశిపుని రాజ్యంలో ఎక్కడ వర్షం పడమంటే అక్కడ వర్షం పడేది.

శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి — అది పురాణము.

శ్రీ పి జనార్ధనరెడ్డి.—భారతజాతి కల్చర్, ట్రెడిషన్, ఆచారాలు వాటి మీద మన మనపురాతణాలు బిల్డప్ ఆయినవి. మనపురాణాలు, రామాయణము, మహాభారతము లేకపోతే మరి ఇందిరాగాంధి పురాణమే చెప్పుకొని బ్రతుకుదామంటే సమంజసమైనది కాదు. మీ పురాణం కూడ రేపటి నుండి మొదలవుతుంది. హిరణ్యకశిపుని రాజ్యంలో కరువు అంటూ లేదు. ప్రజలు పంచభక్ష్య పరమాన్నాలు తిని బ్రతికేవారు. అప్పుడు ప్రజలు ఎక్కడా నష్ట పడలేదు ప్రజలు సుఖపడుతూ వచ్చారు కాని హిరణ్యకశిపునకు తగాదా కొడుకుతో వచ్చింది ప్రహ్లాదునికి తండ్రితో స్ట్రగుల్ వచ్చింది. ఎందుకొరకు? హ్యూమన్ స్వాతంత్ర్యం అనేది స్పిరిట్ అనేది, చైతన్యం అనేది మానవులలో ఎప్పుడూ ఉంటుంది అవి ఇందిరాగాంధీయే కాదు, పెద్ద పెద్ద లెఫ్టిస్టులు దిగివచ్చినా ఆ స్పిరిట్‌ను ఎవరూ ఆపలేరని మనవి చేస్తున్నాను వెంగళరావుగారి పోలీసులు గాని ఇందిరాగాంధిగారు విదేశాల నుండి తెచ్చిన వెపన్స్ గాని మనుష్యులయొక్క స్పిరిట్‌ను మనుష్యులలో ఉన్న చైతన్యాన్ని, స్వాతంత్ర్యేచ్ఛను యీ కానూన్లు, యీ అమెండ్‌మెంట్స్ ఆపవు అని మనవి చేస్తున్నాను రంగదాస్‌గారు చెప్పినట్లు తన స్వంతాని కొరకు భారతజాతిని, యీ అసెంబ్లీలను యీ పార్లమెంటుకు వినియోగించుకొంటున్నదని దీనిపైన చర్చలు లేవని, ప్రజలు కూడ గ్రహించారు చర్చలు ఏమీ లేవు ఆమె తు చ. తప్పకుండా డిక్టేటర్ అయినది దానికొరకు వీరిని వినియోగించుకొంటున్నది అయితే హిరణ్యకశిపుని భగవంతుడు నరసింహ అవతారం ఎత్తి చంపాడు. ఈ రెంటింటిలో పాత్ర ఉన్నవాడు ఒక్కడే అతడు నారదుడు నారదుడు హిరణ్యకశిపుని దగ్గర. అతని కోర్టులో కూర్చుని భజన చేశారు. భగవంతుడు తరువాత నరసింహ అవతారం ఎత్తి హిరణ్యకశిపుని చంపిన తర్వాత ప్రహ్లాదుని దగ్గరగా కూర్చుని భజన చేశాడు. ఈ రెండింటిలో ఆయన ఎట్లా ఉండ గలిగాడు అంటే ఆయన ఒక సమాధానం చెప్పారు. ఏమని అంటే— చెడుతనము దుర్మార్గము బాగా పూర్తిగా కుళ్లిపోయేదాకా, ఆ స్థాయికి పోయేదాకా నేను ఏమీ చేయలేదు అన్నారు. ఈ కాంగ్రెస్ మంత్రులను, కాంగ్రెస్ పెద్దలను, కాన్షస్ వోటర్సును అందరిని నేను నారదుడుగా భావిస్తున్నాను వారి చేతిలో ఏమి ఉన్నది? ఇందిరాగాంధి గారికి ఒకటే తెలుసు. Power comes out of the gun గన్స్ మా దగ్గర ఉన్నవా? లేదు. మేము అహింసావాదులము, మేము ప్రజాస్వామ్యంలో వోటర్స్ వోట్లు ద్వారా ఎన్నుకోబడి వచ్చినవారము. గన్స్ ఆమె చేతిలో ఉన్నవి. Power comes out of the gun, power comes out of the barrel.... అనే సిద్ధాంతాన్ని ఆమె అమలుచేస్తున్నది. పవర్ లేనివారము మేము ఇక్కడ కూర్చున్నాము. ఈ కాంగ్రెస్‌వారు పాపము పెచ్చుపెరిగేదాకా అట్లాగే కూర్చుంటారు. అందు వల్ల యీ అమెండ్‌మెంట్ పెల్ప్ పెంటర్డు, రేపు 11 వ తేదీన సుప్రీమ్ కోర్టులో కేసు ఉన్నది. మేము ఇదివరకు కూడ చెప్పాము. ఎస్. రామచంద్రారెడ్డిగారికి చెప్పాము. హైకోర్టులో ఆమె వోడిపోతుందని చెప్పాము. ఇప్పుడు కూడ సుప్రీమ్ కోర్టులో 90% of the judiciary is against.. దానిని ఓవర్ క్రమ్ [illegible]

చేసారు. చేసినపుడు— మనమంతా నిర్వీర్యులమై, చైతన్యం లేక, ప్రజలు మమ్ములను ఎన్నుకొన్నారు అనే ఇంగితజ్ఞానం కూడ మర్చిపోయి కూర్చున్నాము. ఇందాక వెంగళరావు గారు చెప్పారు ఎం ఎల్.ఏలకు చేస్తే మీకు ఎట్లా ఉంటుంది అని అంటున్నారు. ఆ ఆశ కూడ విన్న పార్లమెంట్‌లో పెట్టారు. మీరు ప్రొసీడింగ్స్ చదవలేదు x x x x

శ్రీ జె చొక్కారావు — అధ్యక్షా, గౌ సభ్యులు చెబుతూ, సుప్రీమ్ కోర్టులో వోడిపోతుంది అనేటటువంటి విషయాన్ని ఇక్కడ హవుసులో మాట్లాడటము కోర్టులను కించపర్చటము, కోర్టులు జడ్జిమెంట్‌లు ఇచ్చేది గౌ సభ్యులు చెప్పటము అంత సరైనదికాదు.

శ్రీ పి జనార్ధనరెడ్డి·— ఇక కోర్టులు ఎక్కడ ఉన్నాయి

శ్రీ జె. చొక్కారావు —ఇటువంటియొక్క శక్తులకు గుణపాఠాలు నేర్పాలనే ఇటువంటి సవరణ తేవటం జరిగింది అధ్యక్షా, మీరు దానిని చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. నాగిరెడ్డి:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ పార్లమెంట్ సభ్యులను జవాన్లు అనవచ్చునా? చపాసీలని అనవచ్చునా?

శ్రీ పి జనార్ధనరెడ్డి.- అవును, అంతకన్నా చేసేది ఏమి లేదు, పడిఉండటం కన్నా మనం చేసేది ఏమీ లేదు. పడిఉంటున్నాము మనం చేసే సేవను ప్రజలందరు గ్రహించాలి.

(Interruptions)

శ్రీ పి. జనార్ధనరెడ్డి.—అధ్యక్షా, నాకు పూర్తి అవకాశం ఇవ్వనందుకు, యీ అమెండ్‌మెంట్‌కు వ్యతిరేకంగా నేను వాకవుట్ చేస్తున్నాను

x x x x

Smt. Sarojini Pullareddy(Malakpet) —Sir, I thank you for giving me this opportunity. I what to support it from the bottom of my heart and with all the sincerity. I also congratulate Mr. Gokkale, the Law Minister for bringing this marvellous amendment Nobody is disrespecting Constitution, more so the Prime Minister of India, who is the embodiment of 60 crores of Indians. The world to-day accepts that she is one of the greatest Prime Minister that the world has ever produced She is also one of the greatest representative of the people of the world People say Nixon was shivering in issues because of judiciary. But there is big difference between the ex-President of America ( Mr.Nixon ) and Smt. Indira Gandhi She is doing good for the people I was deeply pained to hear Mr Janardhan Reddy saying that he knew the Supreme Court Judgment. I don't cast any aspersion Is he in league with the Allahabad High Court? How can he know the judgment? I don't think it is befitting. 21/2 decades ago the Constitution has

---

x x x Expunged as ordered by the Chair.

been written by statesmen, by legal luminaries, by very intelligent politicians But Sir, visualising the future, living in a particular period
12-05 p m of time is entirely different. Society is not static, society is ever changing and also ever progressing All the constitutional amendments are meant for the people. Either rules or constitution should be changed from time to time After 2 1/2 decades, people have changed their ideology. They want better living Smt Indira Gandhi was supported by 60 crores of people. There were big rallies held in Delhi soon after the Allahabad High Court Judgment. Even ' The American News ' has commented that they never witnessed such or mass supporting Smt Indira Gandhi. She is the only hope of so many people's aspirations. Why do people think that she wants to be in power? She never wanted power. Those who think that she wants to be in power would certainly change their opinion, if not to-day, to-morrow. She is a simple and sweet lady She has brought stature to the world People thought that she is women as Mr· Yahya Khan thought but she is something marvellous. I shall be glad if our own pleople realise it. It is really a success without blood revolution; because she is really a true disciple of Mahatma Gandhi.We have heard of Great French Revolution but every revolution was a bloody-revolution, This is really a unique opportunity. I think, whatever she is doing, she is doing for good of the the people I also congratulate Mr J. Vengala Rao ..

Sri Syed Hassan:—Sir, Point of order. The point is, we are considering whether this amendment which has been brought has to be ratified or not. There is no point in praising Mrs, Indira Gandhi or Mr. Vengala Rao. Should this be allowed all the time?

Smt Sarojini Pulla Reddy.—Mr. Speaker Sir, thank you for giving me this opportunity; and I also thank Mr. Gokhle and Mr. Vengala Rao for bringing this amendment.

శ్రీ పి. శ్రీరామమూర్తి:— అధ్యక్షా, మన రాజ్యాంగం 26 సంవత్సరాల క్రింద తయారు చేసుకొన్నప్పుడు అప్పటి దేశ పరిస్థితుల బట్టి చేసుకొన్నాము. ఇప్పుడున్నటువంటి పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు దేశానికి శ్రేయస్కరమని ఆలోచించి ఈ 39వ అమెండ్‌మెంట్ తీసుకువచ్చారని భావిస్తున్నా. 26 ఏండ్లలో వ్యవసాయ రంగంలో ఎడ్యుకేషన్ విషయంలో, పరిశ్రమలలో యితర దేశాలతో పోల్చిచూస్తే గుర్తింపవలసిన దేశంగా భారత దేశం గుర్తించబడినది. 1971లో ఇందిరాగాంధి నాయకత్వంలో వారు చేసిన ఎలక్షన్ మానిఫెస్టోను అనుసరించి, ప్రజలకు కావలసిన పరిస్థితులను బట్టి ఆమె నడచుకొనేప్పుడు, అధిక మెజారిటీతో న్యాయమైన పద్ధతులతే ఎన్నికైన వ్యక్తిని కూడ కోర్టులోకి తీసుకు వెళ్ళినటువంటి పరిస్థితి వచ్చినది. బాధ్యతగా దేశాన్ని పరిపాలించే వ్యక్తి, ప్రజలకు స్వాతంత్ర్యం యిచ్చిన వ్యక్తి, ప్రజాస్వామ్యంలో

అధిక ఓట్లు వస్తేనే ఎన్నిక అవుతున్నారు 60 కోట్ల జనాభా కలిగిన దేశాన్ని సవ్యమైన మార్గంలో తీసువస్తున్న పరిస్థితులలో టెక్నికల్ అబ్జక్షన్స్ పెట్టి ఈ విధంగా చేయడం జరిగింది అది కూడ ఆమె అంగీకరించింది. ఈ రోజు ఈమె ఉండవచ్చు. రేపు యింకొకరు రావచ్చు యింకొక పార్టీ కావచ్చు, ఇంకొక నాయకులు కావచ్చు ఒకరు శాశ్వతంకాదు భారత ప్రధానిగా, ప్రెసిడెంట్‌గా, స్పీకర్‌గా, ఎవరైనా రావచ్చు దేశం మొత్తం మీద బాధ్యతలు ఉన్నాయి కాబట్టిఈ రకంగా అమెండ్‌మెంట్ చేసుకోవడంలో తప్పు లేదు ఈ రకమైన అమెండ్‌మెంట్ తీసుకురావడం సహజం అని భావిస్తూ మా గ్రూప్ తరపున సమర్ధిసూ శెలవు తీసుకుంటున్నాను.

Sri M. Narayana Reddy (Bodhan) — Mr. Speaker, this is a very important and significant amendment. Before I speak on the first part of the amendment, I would only observe in passing on the second part i e, with reference to the amendment of the IXth Schedule For the first time, as many as 38 Acts in different subjects and in different states have been placed in the IXth Schedule by this amendment. When one looks at the list of the enactments, one would surely find that their inclusion in the IXth Schedule, will go a long way for the rapid economic development of the industry as there would not be any legal controversy in any part with regard to the enforcement of the Acts As you know, when the IXth Schedule was enacted, for the first time in 1951 through the amendment of Art 31 (b), there were hardly 13 enactments which were included in the IXth Schedule in which there were two Acts from Hyderabad : (1) Jagir Abolition Regulation Act, 1358 F and (2) Jagir Abolition Commutation Regulation Act 1358 F

This time a very large number of Acts were included and to that extent the Amendment is most welcomed, and on that point there is, more or less, unanimity in the House. 12 15 p m.

With regard to amendment to Articles 71 and 329, I would like to draw the attention of the House to one aspect in that what is being done or being sought to be done is to create a separate Forum for the resolution of disputes and doubts with regard to the election relating to four offices, namely, the President, Vice-President, Prime Minister and Speaker We seem to overlook the fact that the creation of this kind of Forum is not a new concept that is being brought in the Constitution If we appreciate this point that while enacting under Article 71 of the Constitution a separate Forum was already provided (for the settlement of any doubt or dispute with regard to the elections of President or Vice-President) and that is the Supreme Court. If this Article had not been there, the Supreme Court would have had no jurisdiction as original court to decide election matters relating to the

President and Vice-President Therefore, the jurisdiction of Supreme Court as a Forum - as a distinct Tribunal to decide any doubts or disputes relating to the election of President and Vice-President - is already there This Forum was created only with regard to those two institutions But, unfortunately, what was a significant omission at that time, is being sought to be rectified now, i e a similar Forum ought to have been created for resolving the disputes with regard to the Prime Minister and Speaker also Why I say so is that the Vice-President under our Constitution is virtually the Presiding Officer of the Upper House, i e, Rajya Sabha, and it is only in the absence of the President, for any reason, that he assumes and exercise the powers of President So, while he is a Vice-President, he is in practice merely a Presiding Officer of Rajya Sabha, and even with regard to his election, any dispute is to be settled by a separate Forum Similar procedure ought to have been provided with regard to Speaker of Lok Sabha, who is the Presiding Officer of the Lower House. Under the new amendment some Forum may be provided for the resolution of such doubts or disputes

What has been done even under Article 71 of the Constitution is that while disputes arising out of the election of the President or Vice-President shall be decided by the Supreme Court, the matters relating to their elections are regulated by a Parliamentary Law. Therefore, we have the Presidential and Vice-Presidential Elections Act of 1952, wherein specific conditions have been mentioned under which a petition can be presented to the Supreme Court

If we look at Article 329, it bars the jurisdiction of Civil Courts in relation to matters of election disputes, i e while Article 71 confers jurisdiction in a positive manner in the Supreme Court to resolve any dispute or doubt, Article 329 bars the jurisdiction of a Civil Court in a negitive manner, and it cannot superintend or adjudicate on any matters relating to elections They are regulated by the provisions of the Representation of the People Act, 1951

Under the representation of the People Act, 1951, an independent Tribunal took up the election cases, while the Appeal laid with the High Court But with the amendment of 1971, the original authority or Forum to decide election petitions is the High Court, whereas his revision petition on legal matters was submitted to the Supreme Court

I request the Hon'ble Members to consider this point that the right to stand for election is not a right given to a citizen under a common law, i.e, that every citizen cannot claim that right as a

fundamental Right or as a right springing from a common law to stand for election. This right is given under an enactment by the Parliament and comes under the Representation of the People Act Likewise, the right to move a Court to set aside the election of the President or Vice-President or Legislator is also a right given by the Statute and does not come from the common Law No citizen can claim as a fundamental right to move a court and ask to set aside a particular election That right is under a statute, and which is under the Representation of the People Act Therefore, there is nothing to suggest as if any person is going to be deprived of a right, which is a basic or a fundamental right enshrined in the Constitution.

Now, there are two different Forums With regard to the election of Prime Minister or Speaker there is the ordinary Forum in that a judge of a High Court has to be nominated or appointed for the purpose, whereas with regard to the election disputes of President or Vice-President, the Supreme Court has that jurisdiction under Articel 71

Though the real executive power is vested in the Prime Minister, under our system of cabinet Government, yet the Prime Minister has been made subject to the jurisdiction of an ordinary Tribunal, even while he is in office We are not to treat him as an individual, but the office of the Prime Minister has to be treated as an institution as is done in the case of President and the Vice President. This is to keep these institution above the pale of controversy on petty metters If this so, then we would be able to appreciate that what is being done now ought to have been done long ago along with the enactment under Article 71. The controversy or confusion in the minds of some of the Hon'ble Members might be due to the timing of the amendment What has taken place in recent past as a result of the Allahbad Judgement has simply focussed the attention of the parliament to a matter long due So the amendment is meant to bring all these high offices under the jurisdiction of one Tribunal or Fourm The recent judgement of Allahabad has focussed the attention to the need for bringing the amendment, and we have taken advantage to amend the consititution in such a manner to bring all the four offices within the jurisdiction of a single authority for which purpose a separate law is being enacted to constitute a single Tribunal with all the powers and jurisdictions to decide all metters relating to these institutions or offices.

If this distinction is taken into consideration, then there would be no controversy and the allegations of the attributions of motives would be baseless.

With these remarks, Sir, I support the legislation for ratification.

Thank you.

12-25 p. m. శ్రీ ఎం నాగిరెడ్డి (గురజాల) —అధ్యక్షా, రాజ్యాంగ చట్టానికి 39వ సవరణ ప్రతిపాదించిన సందర్భంలో ఇప్పటికి చాలా మంది మాట్లాడారు ఇద్దరు ముగ్గురుతప్ప అందరూ దీనిని బలపరచినవారే ఈ సవరణలు తేవలసిన అవసరం ఏమి వచ్చిందనే విషయం వచ్చినప్పుడు—గత సమావేశంలో వివరంగా చర్చలు జరిగాయి యిప్పుడు కూడా జరుగుతున్నాయి ఈ సవరణలు ఎవరికి అనుకూలంగా వస్తున్నాయి, దేశంలో ఏ ఆర్థిక కార్యక్రమాలను అమలు జరపటానికి యివి వస్తున్నాయి, ఇది హోర్డర్సకు, స్మగ్లర్సకు అనుకూలంగా వస్తున్నాయా, వారిని అణచడానికి వస్తున్నాయా లేక వారిని బలపలచడానికి వస్తున్నాయూ దేశంలో భూసంస్కరణలు, బంజరు భూముల పంపకం, పబ్లిక్ డిస్ట్రిబ్యూషను మున్నగు ప్రజాహిత కార్యక్రమాలు అమలు జరపడానికి వస్తున్నాయా లేక వారు విచ్చలవిడిగా దోచుకోడానికి వస్తున్నాయా అనేది మనం చూడవలసిన అవసరమున్నది రాజ్యాంగానికి సవరణలు రావడమే తప్పు అనడం సరైనదికాదు ప్రపంచంలో అనేక రాజకీయ, ఆర్థిక సంఘటన వలన అనేక మార్పులు వస్తున్నాయి. ఆ మార్పులలో ఒక భాగంగా భారత దేశంలో కూడ మార్పులు రావలసిన అవసరమున్నది. వెనుక సోషలిజం అంటె కూడా ఎగతాళి చేసినవారు అనేక మంది వున్నారు. నల్లటివారు వుంటారు, ఎఱ్ఱటివారుంటారు, పొట్టిపొడుగు వుంటారు, చేతికి వున్న 5 వేళ్లూ సమానంగా వుండవు అటువంటప్పుడు సోషలిజమేమిటని కమ్యూనిష్టులను ఎగతాళి చేసినవారున్నారు ఈ నాడు ప్రధాన మంత్రి ఇందిరాగాంధి దిగిపోవాలనేవారుగాని లేకపోతే వుండాలనివారుగాని అందరు కూడ — యీ సవరణలను వ్యతిరేకిస్తున్నవారు కూడా సోషలిజానికి వ్యతిరేకంగా చెప్పడానికి సాహసింపలేక పోతున్నారుకదా. ఫండమెంటల్ రైట్ పేరుతో ఎవరి ఆస్తులు వారు ఉంచుకోడానికి అంగీకరించాము. తాతలనాడు సోషలిజం వ్యతిరేకించాము, పేదలను దోచుకోడానికి అవకాశమిచ్చామనే వారు కూడ యీవేళ దేశంలో దోపిడి విధానం సాగడానికి వీలులేదు, మన దేశాన్ని ఆర్థిక కార్యక్రమాలతో ముందుకు తీసుకువెళ్ళి, సోషలిజం గమ్యానికి వెళ్ళడానికి పూనుకోవాలనే దానితో అంగీకరిస్తున్నారా లేదా అనేది మనం గమనించాలి మార్పులు వస్తాయి. మొత్తం ప్రపంచంలోనే మార్పులు వస్తూవుంటాయి. రాజ్యాంగంలో మార్పులు ఎందుకు అనేవారు యీ మార్పులు ప్రజలకు అనుకూలంగా వస్తున్నాయా వ్యతిరేకమైనదానికి వస్తున్నాయా అనేదానిమీద మాట్లాడితే చాలా సంతోషం స్వతంత్రం వచ్చిన తరువాత 27 సంవత్సరాలలో రాజ్యాంగానికి 39 ఎమెండుమెంట్సు వచ్చాయంటున్నారు అంటే సంవత్సరానికి ఒకటిన్నర ఎమెండుమెంటు వచ్చిందన్నమాట ఇదొక గొప్పవిషయమా. మా పార్టీ ఉద్దేశంలో ఇంకా ఎన్నో తీవ్రమైన ఎమెండుమెంట్సు మన రాజ్యాంగానికి ఎప్పుడో రావలసిన అవసరముండెను అవి రాని కారణంచేత. యీ ప్రభుత్వం తీసుకురాని కారణం వల్ల దోపిడి శక్తులు బలపడడానికి, టాటాలు, బిర్లాలు 28 కోట్ల రూపాయల ఆస్తినుంచి 660 కోట్లకు పెంచుకోడానికి మన రాజ్యాంగా ఉపయోగపడిందన్న మాట. ఇవన్నీ ఎప్పుడో రావలసిన సవరణలు.ఇప్పటికైనా రావలసిన సవరణలన్నీ సంపూర్ణంగా వచ్చాయని మేము అంగీకరించడానికి

సిద్ధంగా లేము. రాజ్యాంగంలో మార్పులు జరిగి, దేశంలో దోపిడీ చేసేవారిని రూపు మాపడానికీ, ఉద్యోగ భద్రతలు కల్పించడానికి-సవరణలు వస్తే బలపరచవలసిన అవసరం ఉన్నది. అమెండుమెంటు రావడం తప్పు అంటే ప్రపంచంలో మార్పులు రావడంలో ఆశ్చర్యమేమున్నది ? మానవులు అలవాట్లలోనే మార్పులు వస్తున్నాయి. ముతక పంచెలు కట్టుకునేవారంతా యీనాడు టెరిలీనులు, టెరీకాటనులు కావాలంటు న్నారు. వెనుక వెంట్రుకలు నల్లబడడానికి ఏమీ చేసేవారుకాదు, ఇప్పుడు రంగులు వేసుకొంటున్నారు, టోపీలు పెట్టుకుంటున్నారు ఎగతాళిచే పేవారంతా-స్టాండ్ స్టిల్ గా, ఫండమెంటల్ రైట్సు అట్లాగే వుండాలి, దోపిడిదారులు యింక దోచుకోడానికి అవకాశం కలిగించాలి అన్నట్లయితే కుబేరులు మరింత కుబేరులు కావడానికి దోహదం చేయడం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. రంగదాసుగారు చెబుతున్నారు కమ్యూనిస్టు పార్టీవారు వారికి తోకలయ్యారు అని. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ తోక కాదు.. ...

శ్రీ కె రంగదాసు —కమ్యూనిస్టు పార్టీ అని నేను అనలేదు రియాక్షనరీ ఫోర్సెస్ అని వారు అన్న పదాన్నే నేను ఉపయోగించాను కానీ . .

శ్రీ ఎం నాగిరెడ్డి —అట్లా అనేవారున్నారు. ఈశ్వరీబాయిగారు యిప్పుడు సభలో లేరు కానీ వారు గుంటూరులో అమోఘమైన ఉపన్యాసం చేశారు. వారు వుంటే నేను సమాధానం చెబుదామనుకున్నాను కాని వారు లేనప్పుడు నేను చెప్పడం మంచిది కాదు. కమ్యూనిస్టు పార్టీని తిట్టదలచుకున్నప్పుడు ఇది ఇందిరాగాంధి తోక అంటు న్నారు. ఇందిరాగాంధిని తిట్టదలచుకున్నప్పుడు ఆమె బ్రిజ్నేవ్ తోక, అయన ఎట్లా చెబితే ఎట్లా చేస్తుంది అంటున్నారు వినుకొండలో మీటింగుకు వెళ్లినప్పుడు— లోక్ సంఘర్ష సమితి ఒక కరపత్రం వేసింది. లోక్ సంఘర్ష సమితి అంటే అందరికి తెలుసుకదా రష్యా సలహా మేరకు జూన్ 26 వ తేదిన దేశంలో ఎమర్జన్సీ ప్రక టించింది అని వ్రాశారు. కమ్యూనిస్టు పార్టీని దెబ్బ కొట్టాలి, ఇందిరాగాంధిని దెబ్బ కొట్టాలి అనే ధ్యేయంతో ఆమెను బ్రిజ్నేవ్ తోకయనీ, కమ్యూనిస్టులను ఇందిరాగాంధి తోకయని అంటున్నారువారు. పల్లకీ మోస్తున్నారంటారు. కాని ఇందిరాగాంధికి కమ్యూనిస్టు పార్టీ తోక కాదు, ఆమె బ్రిజ్నేవ్ తోక అంతకంటే కాదు ఇందిరాగాంధికి కొన్ని పాలసీలు, కార్యక్రమాలూ ఉన్నాయి. కమ్యూనిస్టు పార్టికి అంత కంటే తీవ్రమైన కార్యక్రమాలూన్నాయి. ఇందిరాగాంధి తీసుకునే కార్యక్రమాలు ఏమేరకు ప్రజలకు ఉపయోగిస్తాయనుకుంటే ఆ మేరకు మేము వారిని బలపరచడం జరుగుతోంది. ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం గాపీ మరొకటి కాని ప్రజలకు ఉపయోగిస్తుందనుకున్నప్పుడు మేము వాటిని అమలుపరచడానికి తీవ్రమైన కృషి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను: అమలుపరచడానికి వారు ఏ మేరకు వ్యతిరేకిస్తే ఆ మేరకు మేము వారిని వ్యతిరేకిస్తాము. అందువల్ల కొంతమంది యీరకమైన ప్రచారం చేసి ప్రజలను అయోమయంలో పెట్టడానికి ప్రయత్నం చేయడం తప్పు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన రాజ్యాంగాన్నిమార్చు కోవడంతో తప్పేమీ లేదు. వేగరీసు అఫ్ లా అని జనార్ధనరెడ్డిగారు చెప్పారు. ఇది

ఎక్కడైనా వుంటుందా ? ఇది సక్రమంగా వున్నదా ? తెలంగాణా ముల్కీ అనేదాంట్లో ఎన్ని కోర్టులు ఎన్ని విధాల తీర్పులు యిచ్చాయి? తెలంగాణాలో ఉద్యోగం రావడంలేదని ఆందోళన వస్తె తీర్పు ఏమిటి ? తెలంగాణావారు ముల్కీ కాదు ఆంధ్ర నుంచి వచ్చి యిక్కడ 15 సంవత్సరాలు వున్నవారు ముల్కీ అవుతారు అన్నారు. అధికారంలో వున్న ఒక వ్యక్తి నిర్ణయం అది పార్లమెంటు సభ్యులు. అసెంబ్లీ సభ్యులు చేసే చట్టాలకంటే కోర్టులో వున్న ఒక వ్యక్తి చెప్పినదే న్యాయం అనుకుంటే న్యాయం జరుగుతుందా ? ఆ అధికారంలో కూర్చున్న వ్యక్తులు ఏ వర్గాన్నుంచి వస్తే ఆ వర్గ ప్రభావం వారి తీర్పులో ప్రతిబింబించక తప్పదు ఎంత పెద్ద జడ్జి అయినా, ఎంత పెద్ద బారిష్టరు అయినా లాండులార్డ్సు ఫామిలీనుంచి వచ్చివారైతే ఆ వర్గ ప్రభావం ఉండి తీరుతుంది కుబేరుని కొడుకైతే. వారికి ఎంత న్యాయ సూత్రాలున్నప్పటికి ఆ వర్గ ప్రభావం వారిచే తీర్పులమీద తప్పకుండా పడుతుంది, వినాహ కావచ్చు మరొకరు కావచ్చు ఆ వర్గాల అభిప్రాయాలు, వారు వచ్చిన వర్గపు వాదులమీద ఆ తీర్పులు ఆధారపడి వుంటాయనడంలో ఆశ్చర్యం లేదు. మోరల్ అండర్‌స్టాడింగ్ అంటారు 7 నియోజకవర్గాలనుంచి 40-50 వేలమంది ఓటర్లచే ఎన్నుకోబడిన 500 మంది పార్లమెంటు సభ్యులకంటే 5 వేలు, 6 వేల మంది జనాభాకు ప్రాతినిధ్యం వహించిన—పార్లమెంటు, అసెంబ్లీల సభ్యులకంటే-వీరంతా యిచ్చే తీర్పుకంటే ఒక వ్యక్తి యిచ్చే తీర్పుకు మోరల్ వాల్యూ ఎక్కడ వుంటుంది. లీగాలిటీసు మొరాలిటీసు కూడ దేశంలో జరిగే మార్పులకు అనుగుణంగా మార్చుకోవాలి తప్ప లేకపోతే వాస్తవంలో యీ కార్యక్రమాలను అమలుపరచడం కొంత కాలం ఎభేయన్సులో పెట్టవలసివస్తుంది. సోవియట్ రష్యాలో లెనిన్ అధికారంలోకి వచ్చినప్పుడు ఆస్తి అంతా మొత్తం ప్రజలది, ఎవ్వరూ నాది అనడానికి వీలులేదు. ఏ కోర్టుకూ వెళ్ళడానికి వీలులేదు అన్నారు. రెండవది, ప్రతివారికి పని చూపిస్తాము. తినడానికి తిండి యిస్తాము అన్నారు మూడవది, దేశమంతా ఎలక్ట్రిపై చేయాలన్నారు. ఆ కార్యక్రమాలు వారు దేశమంతా తీసుకున్నారు ముందుకు పోయారు. అంతదూరం యీ కాంగ్రెసు పోతుందా. పోగలుగుతుందా, పోనిస్తారా అనే దాంట్లో మాకు అనుమానం లేకపోలేదు అంత చేయకపోయినా, యీనాడు తీసుకున్న 20 అంశాల కార్యక్రమం అమలుపరచినా కొంతవరకు సంతోషమే. ఇంతకుముందుసారి చూచాము—ఒక్కరూ 600-800 ఎకరాలు లీజుకు తీసుకొని-లక్షలకూ, కోట్లకూ అమ్ముతూవుంటే ఈ ప్రభుత్వం కార్బో హైడ్రేట్ ఫాక్టరీ పెట్టాలనుకొని—వారిని ఎ. పి ఐ డి పి వారూ, మైనింగు కార్పోరేషనువారూ ఏమీ చేయలేక బ్రతిమలాడుతున్నారు. ఈ ఎమెండుమెంటులో మైనింగ్ అండ్ మినరల్సుకు సంబంధించిన రెగ్యులేషను 9 వ షెడ్యూలులో పెట్టితే తప్పనిసరిగా దానిని తీసుకోడానికి అవకాశం వుంటుంది. నాకు 20 ఏండ్ల లీజుకు యిచ్చారు. దానిని ఈ ప్రభుత్వం రద్దు చేస్తోంది అని హైకోర్టుకు వెడితే లీగల్ పాయింటు వున్నది కాబట్టి, అతను ఏదో తీర్పు పెట్టాను అంటున్నాడు కాబట్టి యివ్వడానికి వీలులేదు అంటున్నారు. దేశంలో

పరిశ్రమలు అభివృద్ధి కావాలన్నా, లాండు సీలింగ్సు అమలు చేయాలన్నా ఇటువంటిది అడ్డం వస్తున్నాయి బంజరు భూములు, ఇండ్లస్థలాలు యివ్వాలన్నా యిటువంటివిఅడ్డం వస్తున్నాయి వ్యతిరేకించే మిత్రులను కూడా గుడ్డి ద్వేషంతో చేయవద్దని చెబుతున్నాను 1 35 p.m. ఈ సవరణల ద్వారా ప్రజలకు ఇదివరకు కంటె ఉపయోగపడడానికి వీలుందా లేదా అనేది గమనించి ఏ కొద్ది మేరకైనా ముందుకు పోగలము అన్నప్పుడు దోహదం చేయవలసి ఉంటుంది. ఒక వ్యక్తి ఉండాలా లేదా అనేది ప్రధాన సమస్య కాదని చెబుతున్నాను. కాని అదే సమస్యగా తీసుకుని దేశంలోని అభివృద్ధి కార్యక్రమాలను అడ్డు కొట్టాలనే ప్రయత్నం కొనసాగనివ్వడమా అనేది ప్రధాన విషయం కమ్యూనిస్టులు బలపరచడం విషయమై కొంత మంది విమర్శిస్తున్నారు. నేను సూటిగా చెబుతున్నాను. కాంగ్రెసు టికెటు యిచ్చి మంత్రి పదవికి అవకాశం ఉంటే మొదటే అటువైపు వెడతారు టికెటు ఇవ్వకపోతే కాంగ్రెసును తిడతారు. ఇండిపెండెంట్లుగా ఎన్నికై వచ్చి మరల కాంగ్రెసులో ప్రవేశించడానికి ప్రయత్నం అది కాకపోతే కమ్యూనిస్టులను విమర్శిస్తూంటారు. కమ్యూనిస్టు పార్టీ ఒక రాజకీయ పార్టీ. దానికి ఒక ప్రత్యేకమైన రాజకీయ విధానం ఉంది ఐక్యత, పోరాటం మీద ఉంటుంది కార్యక్రమం. మంచి చేస్తే ఐక్యత ఉంటుంది, లేకపోతే వ్యతిరేక పోరాటం ఈ ప్రాతిపదిక మీదనే కలవడం, కలవకపోవడం అనేది ఉంటుంది. కరపత్రంలోని విషయాలు ఇందిరాగాంధీ మేము చెబితే వింటుంది అన్నట్లు ఉంది మేము చెప్పినట్లు చేస్తే సోషలిజం ఎప్పుడో పెట్టించేవారం ఈ సవరణలను బలపరచాలని కోరుతున్నాను

శ్రీ జె వెంగళరావు —అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణను రాటిఫై చేసే సందర్భంలో చాలా మంది సభ్యులు దీనిని బలపరిచారు కొద్ది మంది వ్యతిరేకించారు. సామాన్యంగా వారు ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటారు. పార్లమెంటు ఉభయ సభలూ పాస్ చేసిన రాజ్యాంగ సవరణ బిల్లును రాటిఫై చేయడం అనేది మన ముందున్న విషయం. మనం రాటిఫై చేయనైనా చేయాలి, లేదా తిరస్కరించాలి. అంతేకాని ఇందులో మార్పులు చేసే అధికారం మనకు లేదు. ఈ సవరణ ఎందుకు తీసుకురావలసి వచ్చిందనే విషయమై నారాయణరెడ్డిగారు విపులంగా చెప్పారు. ఇందులో రెండు భాగాలున్నాయి. ఒకటి అభ్యుదయకరమైన చట్టాలకు రాజ్యాంగ పరమైన రక్షణ కల్పించడానికి తొమ్మిదవ షెడ్యూలులో చేర్చడం. రెండవది, ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు, ప్రధాన మంత్రి, స్పీకరు వీరి ఎన్నికలను కోర్టులకు అతీతంగా పెట్టాలనేది చాలా మంది సుదీర్ఘమైన ఉపన్యాసాలు చేసారు గత 27 సంవత్సరాలుగా పీపుల్స్ రిప్రెజెంటేషన్ చట్టం విషయంలో కాని రాజ్యాంగం విషయంలో కాని మనకు చాలా అనుభవాలున్నాయి. నిజంగా మన అనుభవాలను బట్టి పీపుల్స్ రిప్రెజెంటేషన్ చట్టంలో ఇంకా కూడా ఎన్నో మార్పులు తీసుకురావడం అవసరం. మార్పులు అనేవి కాలానుగుణంగా అవసరం అవుతూ ఉంటాయి. మన అనుభవంలో చూస్తే నామినేషన్ వేసినప్పుడే లిటిగేషను దృష్టితో నామినేషను వేసేవారున్నారు. ఆ విషయం మనకు తెలుసు. నెగ్గే అవకాశం లేకపోయినా,

ఓడిపోతాను అని తెలిసి కూడా ఎలక్షన్ పిటిషన్‌కు అవసరమైన రికార్డు తయారు చేసుకోడానికి నామినేషను వేసేవారున్నారు. టెక్నికల్ గ్రౌండ్స్ మీద కోర్టుకు తీసుకువెళ్లి డిస్‌క్వాలిఫై చేయించాలని పని కట్టుకుని కార్యక్రమం నడిపేవారున్నారు. దేశంలో అది ప్రధానమైన బాధ్యత వహిస్తున్న ప్రధానమంత్రి, ప్రెసిడెంటు, వైస్ ప్రెసిడెంటు, స్పీకరు ఇటువంటివారికి రక్షణ లేకపోతే దేశం గతి ఏమైపోవాలి? వారు కూడా తప్పు ఏదైనా చేస్తే దానికి సపరేట్ ఫోరం క్రియేట్ చేస్తారు. మనకున్న అనుభవంతో ఆలోచించి చెప్పండి. ప్రధానమంత్రి ఇందిరాగాంధీగారైనా మరెవ్వరైనా ప్రజాస్వామ్యం పాడైపోతుంది, లా అంతా పాడైపోతుందని కొందరు లాయర్లు చెప్పారు. లాయర్లు రెండు వైపులా వాదించగల సమర్థులు. వారికి అటువంటి అర్హత కూడా ఉంది. చంపారని చెప్పగలరు, చంపలేదని చెప్పగలరు. కాని రియలిస్టిక్‌గా ఆలోచించమని నేను కోరుతున్నాను. కాలం మారుతున్నప్పుడు కాలంతోపాటు మనం వ్రాసుకున్న రాజ్యాంగం, ఇతర చట్టాలలోను మార్పులు రావాలి. మన ధర్మ శాస్త్రం ఉంటే దానినే ఈనాడూ అనుసరిస్తున్నామా? రాజారామ్మోహనరాయి కాలంలో భర్త చనిపోతే భార్య కూడా చచ్చిపోవాలి అనే వారు దానిని ఆయన కాదంటే దానిని కూడా వ్యతిరేకించినవారు ఆ రోజులలో ఉన్నారు కందుకూరి వీరేశలింగంగారిని వ్యతిరేకించినవారు ఆ రోజులలో ఉన్నారు. మహాత్మాగాంధీ అస్పృశ్యత పోవాలని అంటే దానిని వ్యతిరేకించిన వారున్నారు. కాలాన్నిబట్టి మనం మార్పులు అంగీకరించకపోతే మనం వెనుకబడిపోతాం. రైలు తప్పిన ప్రయాణీకులం అవుతాం. నేను చెప్పకూడదు కాని పీపుల్స్ రిప్రెజెంటేషన్ చట్టంలో అన్ రియలిస్టిక్ క్లాజులు ఎన్నో ఉన్నాయి. ఎలక్షన్ ఎక్స్‌పెన్సెస్‌కు ఎకౌంటు వేస్తాం దానిని మార్చవలసిన అవసరం ఉందో లేదో చెప్పండి. దానివి మారిస్తే ప్రజాస్వామ్యం నాశనమైపోయినట్లేనా? ఇందిరాగాంధీగారి కోసం చేసినట్లు అవుతుందా? ఇందిరాగాంధీగారు దేశానికి కావాలి ఆమె పోతాను అన్నా పోవడానికి లేదని మా పార్టీ అభిప్రాయం. దేశంలో అభ్యుదయ కార్యక్రమాలు అమలు కావాలంటే అది అవసరం లోపాయికారీగా వోట్లు వేస్తారని ఏదో చెప్పారు. చూద్దాం. వోట్ల వద్దకు కూడా వెడతాం ఈ రోజున్న పరిస్థితుల దృష్ట్యా ఇది దేశానికి చాలా అవసరం అనే దృష్టితో ఈ సవరణ తీసుకురావడం జరిగింది టెక్నికల్ గ్రౌండ్స్ మీద పర్సనల్ ప్రిజుడిసెస్ మీద దేశానికి ప్రధానమంత్రి వంటి వారి భవిష్యత్తు ఆధారపడడం మంచిది కాదు. అందుకే ఈ సవరణ తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను, ఇంతకంటె ఉపన్యాసం చెప్పకుండా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని, వ్యతిరేకించడానికి విచారిస్తున్నానని చెప్పిన రంగదాసుగారు కూడా వోటు చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR Speaker —I shall now put the Government Resolution to vote.

The question is:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso the clause (2) of article 368 thereof, proposed to be made by constitution (Fortieth Amendment) Bill, 1975 as passed by the two Houses of Parliament, and the short title of which has been changed in 'The Constitution (Thirty-ninth Amendment) Act, 1975."

Mr. Speaker:- I declare that 'AYES' have it. The Government Resolution is carried

The House is now adjourned SINE DIE.

(The House adjourned Sine die at 12.45 P.M.)